# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు
# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

సోమవారం, ఆగస్టు 31, 2009
తొమ్మిదవ సమావేశము, సంపుటము VII నంబరు 2
విరోధినామ సంవత్సర బాద్రపద శు.11

**MONDAY, THE 31ST AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME VII, NO.2**

**9 BHADRA, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## సోమవారం, ఆగస్టు 31, 2009

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
   విషయం : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.
2. ప్రకటనలు :
   విషయం: i) 31.8.2009 న గౌరవ సభ్యులు ప్రగతి రిజార్ట్స్ సందర్శించుటకు చేసిన ఏర్పాటు గురించి.
   ii) శ్రీ నారదాసు లక్ష్మణరావును తెలంగాణరాష్ట్రసమితి శాసనపరిషత్ నేతగా గుర్తించడం గురించి.
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు :
4. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :
5. సభా సమక్షంలో ఉంచిన పత్రము :
6. సమితి నివేదికల సమర్పణ :
   విషయం : i) నైతిక విలువల సమితి (2007-2009).
   ii) ప్రభుత్వ హామీల సమితి (2007-2009).
7. 1997-1998, 1998-1999,1999-2000, 2000-2001, 2001-2002, 2002-2003, 2003-2004 సంవత్సరాల అధిక వ్యయపు వివరణ పత్ర సమర్పణ:
8. ప్రత్యేక ప్రస్తావనలు :
9. సభాకార్యక్రమము :
   విషయం: విశేషాధికారాలు, శిష్టాచారనియమావళి, సౌకర్యాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, బాధ్యతలపై లఘుచర్చకు ముఖ్యమంత్రి సమాధానం గురించి.
10. లఘుచర్చ :
    విషయం: అనుసూచిత ప్రదేశములలోని గిరిజనులకు ఆరోగ్యశ్రీ, వైద్య సౌకర్యాల గురించి.
    (అనుబంధము)
11. వివరణ :
    విషయం: చిత్తూరు జిల్లాలో రాబోవు ఎన్.టి.పి.సి. - బి.హెచ్.ఇల్. ప్రాజెక్టు గురించి భారీ పరిశ్రమల మంత్రి వివరణ.

*****

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఆగస్టు 31వ తేది, సోమవారము**

**తొమ్మిదవ సమావేశపు ఇరవయ్యవరోజు**

(సభ ఉదయం గం.10.00 లకు సమావేశమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లి) ః అధ్యక్షా, మీకు, మాకు అందరికీ ఆందోళన కలిగించే అంశం పైన స్పెషల్ మెన్షన్‌కు అనుమతించవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు తెల్లవారుజాము నుండి మన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లైబ్రరీ సెక్షన్ తగులబడి పోతున్నదని వార్తలలో చూశాము. ఇది ఆందోళనకర అంశంగా భావించి, మన అందరికీ సంబంధించిన అత్యున్నత న్యాయస్థానం కాబట్టి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా ప్రస్తావించాలని ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. టైం ఉంటే డిస్కస్ చేయడానికి అనుమతించండి.

MR. CHAIRMAN: High Court and Judiciary are independent. They have got their own administration.

SRI PUVVADA NAGESWARA RAO: We also have our own administration and we will definitely discuss and I hope we will take this up for discussion.

MR. CHAIRMAN. Your adjournment motion has been disallowed. The Adjournment Motion given notice of by Sri Puvvada Nageswara Rao Garu and others regarding need to discuss fire accident in High Court of Andhra Pradesh, causing severe damage to records and measures to safeguard them has been disallowed.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, ఎయిడెడ్ టీచర్లకు రిక్రూట్‌మెంట్స్, ప్రమోషన్స్ లేక బాధపడుతున్నారు. దానిపైన ఈ రోజు ప్రదర్శన జరుగుతున్నది. దానిపైన వాయిదా తీర్మానం ఇచ్చాము. దానిపైన చర్చించడానికి అవకాశం ఇవ్వండి .

MR. CHAIRMAN. Already the matter has been discussed and the same cannot be repeated in the same session. The Adjournment Motion given notice of by Sri Dachuri Rami Reddy Garu and others regarding need to implement the promotions, recruitments and filling up of vacant posts of Teachers in aided schools and to provide medical re-imbursement and compassionate appointments to the Teachers on par with the Government employees in the State has also been disallowed.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) ః అధ్యక్షా, అర్థరాత్రి రెండుగంటల నుండి వర్షపాతం నగరంలో చాలా ఎక్కువగా ఉంది. చాలా ఇండ్లు పడిపోయాయి. ఇండ్లలో నీరు ప్రవేశించి చాలా ప్రాంతాలు జలమయం అయ్యాయి. దయచేసి దీనిపైన చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: It is also disallowed, because, it does not require discussion.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) : అధ్యక్షా, తెల్లవారుజాము నుండి టివి ఛానల్స్‌లో చూస్తున్నాము. హైకోర్టు కాలిపోయింది. వర్షాలకు నగరం మునిగిపోతుంది. కౌన్సిల్‌లోకి కూడా నీళ్లు వచ్చాయి. దీనికి ఏమి చేస్తారో చెప్పమనండి.

మిస్టర్ ఛైర్మన్ : దీనికి సంబంధించి మీరు ఎటువంటి కాగితం ఇవ్వలేదు. ఎలా మాట్లాడుతారు చెప్పండి? You have not come with any paper or notice or motion in that regard.

ప్రకటనలు

**i) 31-8-2009** న గౌరవ సభ్యులు ప్రగతి రిజార్ట్సు ను సందర్శించుటకు చేసిన ఏర్పాటు గురించి

I am to announce to the House that the Minister for Health & Family Welfare has arranged a visit to Pragathi Resorts for all the Members of Legislative Council today to study the activities and to give suggestions for implementation of Herbal Medicinal Plantation in the State. Three Volvo Buses arranged for this purpose will leave from Council premises immediately after adjournment of the House.

All the Members are requested to take part in the said programme.

**ii)** శ్రీ నారదాసు లక్ష్మణరావును తెలంగాణ రాష్ట్ర సమితి శాసన పరిషత్ నేతగా గుర్తించడం గురించి

I am to announce to the House that I have received a communication from the President, Telangana Rashtra Samithi Party informing that Sri Naradasu Laxman Rao as Floor Leader.

In view of the above, I treat Sri Naradasu Laxman Rao as Floor Leader of their Party.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు

ప్రభుత్వ భూముల దురాక్రమణ

ప్రశ్న నెం. 181 (2476)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్)

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస, యు. ఎల్. సి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ప్రభుత్వభూములను అనధికారంగా ఆక్రమించుకోవడాన్ని నిరోధించేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి;

ఆ) ప్రస్తుతమున్న అట్టి ఆక్రమణలను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

రెవిన్యూ, సహాయ, పునరావాసం, యుఎల్‌సి శాఖమంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):

అ) ప్రభుత్వభూములను అనధికారికంగా ఆక్రమించుకోవడాన్ని అడ్డుకోవడానికి ప్రభుత్వం 1982, ఆంధ్రప్రదేశ్ భూమి దురాక్రమణ (నిషేధం ) చట్టాన్ని చేసింది. ఈ చట్టం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికీ వర్తిస్తుంది . ఈ చట్టం పట్టణ ప్రాంత పరిధులలో, మునిసిపాలిటీలలో వున్న అన్ని భూములకు వర్తిస్తుంది .

ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూములను కాపాడడానికి ప్రభుత్వం సమర్ధవంతమైన చర్యలు తీసుకుంటున్నది .

ఆ) కట్టడాలద్వారా లేదా ఇతర బలహీన వర్గాలు, మురికివాడల నివాసితులు, తక్కువ, మధ్యరకం ఆదాయవర్గాలు మున్నగువారు స్వల్ప విస్తీర్ణంగల భూములను చాలాకాలంగా స్వాధీనపరచుకున్నారనే కారణంపై అసైన్డ్ ప్రభుత్వభూముల నిర్దిష్ట కేటగిరీలకు సంబంధించిన కొన్ని స్వాధీనతలు/ ఆక్రమణల విషయంలో హక్కులను బదిలీ చేయడానికి ప్రభుత్వం 16 .2 . 2008 తేదీగల జివొ ఎంఎస్ నెం .166ను జారీచేసింది .

ఉ.10.10

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, రాష్ట్రమంతా వున్న పిడబ్ల్యుడి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మునిసిపల్, మొదలైన ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించుకోవడం, అక్రమించుకున్న తరువాత, వాటిలో జెండాలు పాతడం, ఆ తరువాత మా భూములను మాకు రెగ్యులరైజ్ చేయమని అడగడం, కలెక్టర్ ఆఫీసులో ఎన్యూమరేట్ కావడం, వారికి పట్టాలు ఇచ్చెయ్యడం వంటి కార్యక్రమాలు 1978 నుంచి నిరంతరాయంగా జరుగుతూనే వున్నాయి.

స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రవేశపెట్టిన 11 సూత్రాల పథకం నుంచీ ఈ విధంగా జరుగుతూనే వుంది. కాని ప్రతి ప్రభుత్వ భూమికీ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు వంటి కస్టోడియన్లు వుంటారు. ఇంత మంది వున్నప్పటికీ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైపోతూనే వున్నాయి. మన ఇంటి జాగాలోకి వేరే వారు రెండంగుళాలు ముందుకు జరిగితే మనం దానిపై చర్య తీసుకుంటాము.

కాని నా ప్రశ్న ఏమిటంటే, ప్రభుత్వ యంత్రాంగం వుండి కూడా, అఫిషియల్‌గా ఒకసారి కంప్లీట్‌గా క్లియర్ చేసి ఇచ్చేసిన తరువాత హాండింగ్ ఓవర్, టేకెన్ ఓవర్ నోట్ పెట్టి, ప్రతి ఎంప్లాయీకి అకౌంటబిలిటీ పెట్టి, ఒకసారి పట్టాలు ఇచ్చిన తరువాత ఎవరినీ ఆక్యుపై చేయనీయకుండానే సరియైన ఆదేశాలు ఇచ్చి, అకౌంటబిలిటీ ఫిక్స్ చేసే అవకాశం వుందా అని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, దీనికి ఒక సమగ్రమైన చట్టం వుంది. ప్రభుత్వ భూములను రక్షించడానికి ప్రతి మండల పరిధిలోనూ ఒక యంత్రాంగం వుంది. కొన్ని ఖరీదైన భూములు వున్న చోట ఫోర్సెస్‌ను కూడా రెవిన్యూ యంత్రాంగం పెడుతుంది. కొన్ని ప్రాంతాలలో స్థానిక సంస్థలకు సంబంధించి, ఇతర సంస్థలకు సంబంధించిన భూములకు ఫెన్సింగ్ పెట్టి కాపాడడం జరుగుతోంది.

హైదరాబాదు, రంగారెడ్డి ప్రాంతాలలో కూడా ఆ విధంగా ఒక ప్రొవిజన్‌ను పెట్టి కలెక్టర్ భూములను ప్రొటెక్ట్ చేసేందుకు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఏది ఏమైనా ఆక్రమణలు జరగడం లేదని అనడం లేదు. అక్రమణలు జరిగినప్పటికీ, కొన్ని సందర్భాలలో అర్హులైతే రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం వుంటే, ఫ్రీ ఆఫ్ కాస్ట్ కూడా ఇవ్వడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో అక్కడ చట్టాన్ని ఇన్‌వోక్ చేసి, వారిని తొలగించడం జరుగుతోంది. పెరుగుతున్న జనాభా, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువగా పట్టణ ప్రాంతాలకు వలసలు వస్తున్న నేపథ్యంలో ఈ విధంగా జరుగుతున్న పరిస్థితి వుంది. అయినా, ఎప్పటికప్పుడు ప్రభుత్వ యంత్రాంగాన్ని పెట్టి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఆక్రమణలు జరుగుతూనే వున్నాయి.

జిఓ నెం. 166 ఇవ్వడానికి కారణం కూడా ఇదే. గత 40, 50 సంవత్సరాలలో ఆక్రమించుకున్న వారికి, అంటే 2003 సంవత్సరానికి ముందు అసైన్ చేయబడిన భూములు కాకపోతే 80 స్క్వేర్ యార్డుల వరకూ నిరుపేదలకు ఇల్లు కట్టుకునేందుకు ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఇవ్వడం జరుగుతోంది. మధ్య తరగతి వారైతే తక్కువ ధరకు 250 గజాల వరకూ ఇవ్వడం జరుగుతోంది. ఈ విధంగా మాగ్జిమమ్ 2000 చ.గ. వరకూ ఇవ్వడానికి జిఓ 166 లో ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను రక్షించడానికి అన్ని జిల్లాలలో ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కొంత మంది డెప్యూటీ కలెక్టర్లను జిల్లాలలో ఇన్‌ఛార్జ్‌లుగా నియమించడం జరిగింది.

చేయవలసిన అన్ని ప్రయత్నాలనూ చేస్తున్నాము. అందువల్ల ఎక్కడైనా స్పెసిఫిక్‌గా ఇన్‌సిడెంట్లు కనుక వున్నట్లయితే దాని మీద చర్యలు తీసుకోమని జిల్లా యంత్రాంగాన్ని కోరడం జరుగుతోంది. అట్లా కాకుండా వేరేగా ఆక్యుపై చేయడానికి మన దగ్గర వుండే రూల్స్ అనుమతించవు. ఒకవేళ కన్నుగప్పి ఆక్రమించుకున్న వారెవరైనా వుంటే, ఇతరత్రా ప్రయోజనాలకు అవసరం లేకపోతే, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాధాన్యతలను ఫిక్స్ చేసి భూమిని ఇవ్వడం జరుగుతుంది. అందుచేత ఎక్కడైనా స్పెసిఫిక్ ఇన్‌సిడెంట్లు వున్నట్లయితే, వాటిని మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిని ఎవిక్ట్ చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లి) : అధ్యక్షా, విజయవాడ నగరంలో పేద ప్రజలకు ప్రభుత్వ భూములలో పట్టాలు ఇచ్చారు. అవి సరియైన పూర్తి హక్కులు కలిగిన పట్టాలు కాదు. రిజిస్ట్రేషను సౌకర్యం కల్పించినట్లయితే, తనఖా పెట్టుకోవడానికి, ఇతరత్రా వుపయోగించుకోవడానికి వారికి అవకాశం వుంటుంది. ఈ విషయాన్ని తమరి దృష్టికి కూడా పలుసార్లు తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన దానికి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించేందుకు గతంలో హెచ్చు మొత్తాలను వేసింది. దఫదఫాలుగా చేసారు. దానిని తగ్గిస్తూ, నామినల్ రేటు వేయమని చెప్పి పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. దాని మీద ప్రభుత్వం ఒక మంచి నిర్ణయాన్ని తీసుకుని, ఈ సందర్భంగా తెలియజేస్తే సంతోషిస్తాము.

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. గవర్నమెంటు పట్టాలు ఇస్తున్న భూమిని నామినల్ రేటు మీద రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తే, వారికి రుణాలు తీసుకునేందుకు అవకాశం వుంటుంది. స్టేట్ గవర్నమెంటు హౌజింగ్ కార్పొరేషను ద్వారా ఎన్నో హౌజెస్‌ను నిర్మిస్తున్నారు. దాని మీద కొంచం స్ట్రెంగ్దెన్ చేసుకోడానికి అవకాశం వుంటుంది. ఇదివరకు పట్టాలు ఇచ్చిన భూములు వున్నాయి. వాటిని రెగ్యులరైజ్ చేయమని వారు అప్లికేషన్లు పెట్టుకున్నారు. మినిమమ్ రిజిస్ట్రేషను రేట్ల మీద వారికి రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కసుకుల జనార్ధన రెడ్డి (నామినేటెడ్) ః అధ్యక్షా, కంచే చేను మేస్తే ఎట్లా ? పేదలను రక్షించడానికి, వారికి గృహాలు నిర్మించి ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు జిఒ ఇచ్చారు. ఈ రోజు రెవిన్యూ డిపార్టుమెంట్లో వున్న తహసీల్దార్లు, రికార్డులు లేకుండా, వారి వారి బంధువుల పేర్ల మీద ఉపయోగపడేలా పట్టాలను ఇవ్వడం జరుగుతోంది. తిరుమలగిరి మండలంలో ఈ విధంగా జరుగుతోంది, కావాలంటే నేను నిరూపిస్తాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, విల్సన్ గారు విజయవాడకు సంబంధించి ఒక ప్రత్యేకమైన కేసు గురించి చెప్పారు. 9/77 యాక్ట్ క్రింద ఇళ్ల స్థలాలు, ఇళ్లు లేని నిరు పేదలకు ఇచ్చినట్లయితే ఆ చట్టం ట్రాన్స్‌ఫర్స్‌ను అనుమతించదు. లేదా ప్రభుత్వం ఇతరత్రా సందర్భాలలో కంపెన్సేట్ చేస్తూ ఇచ్చిన ల్యాండ్స్ ఎక్కడైనా వుండి వుంటే , అలీనబుల్ రైట్స్ వారికి వుంటాయి కాబట్టి ట్రాన్స్‌ఫర్ చేసే ఫీజును తగ్గించమని విజ్ఞప్తి చేస్తే, ప్రభుత్వం దానిని పరిశీలించవచ్చు. ఆ వివరాలను వారు తెలుసుకుని, మాకు విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చినట్లయితే, దానిని పరిశీలన చేయడం జరుగుతుంది.

అట్లా కాకుండా 9/77 క్రింద అట్రాక్ట్ అయితే దానిని ట్రాన్స్‌ఫర్ చేయడం కుదరదు, దానిని పరిశీలించడం జరుగుతుంది. దానిపై మరిన్ని వివరాలను మాకు పంపించండి. ఇక రాజేశ్వర రావు గారు అడిగింది ఒక పాలసీ డెసిషన్. మొదటి నుంచి పేదలకు ఇచ్చిన పట్టాలు, ఆ రోజున వున్న సామాజిక పరిస్థితులలో ట్రాన్స్‌ఫర్ అలౌ చేయకుండా, చట్టంలోని మొదటి సెక్షన్‌నే చాలా పవర్‌ఫుల్‌గా పెట్టుకున్నాము. ఒకవేళ ట్రాన్స్‌ఫర్ అలౌ చేస్తే, బీదల భూములు వారి దగ్గర వుండవనే ఆర్గ్యుమెంటు ఒకటుంది. మరొక వైపున చూస్తే, మారిన పరిస్థితుల నేపధ్యంలో అటువంటి రైట్ ఇవ్వడం వల్ల, అలీనబుల్ రైట్ వుండడం వల్ల ఆపద వచ్చినపుడు ఉపయోగపడుతుందనే వాదన కూడా వుంది.

ఇది పెద్ద ఎత్తున డిబేట్ జరగాల్సిన అంశం. ఉభయ సభలలోనూ, అన్ని రాజకీయ పార్టీల వారూ చర్చించాల్సిన మేజర్ టాపిక్. దానిపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోలేదు.

ఇక జనార్ధన రెడ్డి గారు ఒక పర్టిక్యులర్ మండలంలో జరిగిన సంఘటన గురించి చెప్పారు. అటువంటిది ఏమైనా జరిగి వున్నట్లయితే దానిని క్యాన్సిల్ చేయడం జరుగుతుంది, సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. ఒక ఫెసిలిటీని ఇచ్చినపుడు, అర్హులైన వారికి అది అందాలనే ప్రభుత్వ లక్ష్యంగా వుంటుంది. ఇంప్లిమెంట్ చేసేటపుడు అనేక స్థాయిలలో అధికారులు వుంటారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగినపుడు దానిని పరిశీలించి సరియైన చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

ఉ.10.20

<u>రైతులకు నష్ట పరిహారం</u>

Q No. 182 (2516)

SRI AREKALA NARASA REDDY (NIJAMABAD), SMT. NANNAPANENI RAJAKUMARI, SRI POTLA NAGESWARA RAO (KHAMMAM):

Will the Minister for Agriculture be pleased to state:

a) whether it is a fact that due to heavy rains in some parts of the State in the recent past, crops like paddy, mango etc., were extensively damaged besides houses and transformers ;
b) if so, whether there is any proposal to pay 100% compensation to the affected farmers; and
c) the measures that have been taken so far for payment of relief to the farmers?

MINISTER FOR AGRICULTURE (SRI N. RAGHUVEERA REDDY):

a) Due to untimely rains/ hailstorm in some parts of the State in the recent past, there was damage to some crops.
b) No Sir,
c) Input subsidy has been released as follows;

<u>Rupees in lakhs</u>

| | | |
|---|---|---|
| Kharif – 2008 | : | Rs. 9971.47 |
| Rabi 2008-09 | : | Rs.11361.68 |
| Summer 2009 | : | Rs. 3082.19 |

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః రాష్ట్రంలో కొన్నిప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల వల్ల గృహాలు, ట్రాన్స్‌ఫార్మర్లతోబాటు వరి, మామిడి మొదలైన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇవేకాక అనేక నారుమళ్లు, పత్తి మొక్కలు మొదలైనవి, అన్నిప్రాంతాలలో వ్యవసాయం అంతా దెబ్బతింటోంది. అందరికి తెలుసు. రైతులకునూరు శాతం నష్టపరిహారం చెల్లించడానికి ప్రతిపాదన ఉందా? ఇప్పటివరకూ తీసుకున్న చర్యలేమిటి? ఎన్ని లక్షలు, ఏ జిల్లాల్లో, ఏ ప్రాంతంలో, ఏ పంటకు, ఎప్పుడు నష్టపరిహారం చెల్లించారో చెప్పమనండి. వర్షాలు పడిన చోట్ల సదరు ప్రాంతాలన్నీ మునిగిపోతున్నాయి. వర్షాలు పడని చోట నీరు లేదు. ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు ఏ ప్రాంతంలో, ఏ జిల్లాలో, ఒక రైతుకు ఎకరానికి ఎంత ఇచ్చారో చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః మా రాజక్క చాలా ఉత్సాహంగా ఉన్నారు. చాలా సంతోషంగా ఉన్నారు.

( అంతరాయం )

ప్రశ్న ఏమి వేయాలనేది దిక్కుతోచని పరిస్థితి ఉంది. నాకు అభ్యంతరం లేదు. 1.20కోట్ల రైతుకుటుంబాలకు ఏమి ఇచ్చామని చెప్పమంటే చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. సమయం ఇస్తే చెప్పడానికి అభ్యంతరం లేదు. ప్రశ్న వేసేటప్పుడు కరెక్ట్‌గా వేయాలి. ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి, ఇళ్ల గురించి నేను ఎలా చెబుతాను? పంటల గురించి అయితే నేను చెబుతాను. 2009 వర్షాలవల్ల నష్టం అంటే ఎలా? ప్రశ్న కరెక్ట్‌గా వేయమనండి. కరెక్ట్‌గా సమాధానం చెబుతాను. అయినా ఇందులో రెండు విషయాలు ఉన్నాయి. రైతు పంట వేసుకున్నప్పుడు నష్టపోతే రైతును ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది ఇన్సూరెన్స్ అనేది ప్రతి రైతు చేసుకోవలసినదే. ఈ విషయంలో మనందరం వారిని చైతన్యవంతులను చేయవలసిన అవసరం ఉంది. నేను రికార్డ్‌లోకి వెళుతున్నాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇన్సూరెన్స్‌ను సమర్థవంతంగా గ్రామం యూనిట్‌గా తీసుకోని చేస్తున్నాము. క్రితం సంవత్సరం ఖరీఫ్‌కి రూ.800 కోట్లు ఈ రోజు ఇన్సూరెన్స్ డబ్బు నష్టపోయిన రైతాంగానికి ఇస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం నుండి మొన్ననే ప్రభుత్వానికి వచ్చింది. రాష్ట్రం ప్రభుత్వం త్వరలోనే డబ్బును రిలీజు చేసి ఇవ్వడం జరుగుతుంది. ఇది నూరు శాతం వస్తుంది. ఇన్సూరెన్స్ ఏ రైతు ఎంత నష్టపోతే అంత శాతం వస్తుంది. ఎవరైనా రైతు

ఇన్సూరెన్స్ చేసుకోకుండా పోతే పూర్తి నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చే ఆనవాయితీ ఎప్పుడూ లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ వస్తుంది. ఉదాహరణకి గతంలో వరికి రూ.600 ఎకరానికి ఉండింది. ఈ రోజు మా ప్రభుత్వం మూడు దఫాలుగా పెంచి ఎకరానికి రూ.1,800 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. రైతును నిజంగా ప్రశ్నిస్తే, ఇన్‌పుట్ సబ్సిడీ 300 పెంచినా కూడా అంటే ఎంత ఇచ్చినా వారిని ఆదుకోలేము. ప్రతీ రైతు ఇన్సూరెన్స్ చేసుకునే విధంగా వారిని చైతన్య వంతులను చేద్దాము. తద్వారా రైతాంగానికి న్యాయం చేసిన వారవుతామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచే స్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: ఈ రాష్ట్రంలో రైతులందరిని పంటల భీమా చేయిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ రాష్ట్రంలో 2,31,549 మంది రైతులు పోయిన సంవత్సరం భీమా చేసుకోలేదు. వారికి బ్యాంక్ రుణాలు ఇచ్చినా ఆ రుణాలు ఇన్సూరెన్స్ భాగం కేటాయించుకొని ఇవ్వలేదు. 60,475 మంది భీమా చేసుకొని పంట నష్టపోయి ఇప్పటికి ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు. వీరికి అక్టోబర్, నవంబర్ పోయిన సంవత్సరం భీమా చెల్లించవలసి ఉంది. ప్రభుత్వం ఇంతవరకూ భీమా చెల్లించలేదు. ప్రభుత్వం ఇన్‌సిస్ట్ చేసి, వ్యవసాయ అధికా రుల ద్వారా ఇన్సూరెన్స్ చేసుకోవలసిందిగా రైతులకు చెప్పవలసిన ఆవశ్యకత ఉంది. ఆదర్శ రైతులు, చాలా మంది రైతులు ఇన్సూరెన్స్ చేసుకోనివారు ఉన్నారు. అందరిని ఇన్‌సిస్ట్ చేసి ఇన్సూరెన్స్ చేసుకునేలా చేయాలి. అలా చేయ లేదు. నష్టపోయినవారికి భీమా ప్రీమియం రాలేదు. వారికి ఎప్పటిలోగా న్యాయం చేస్తారు?

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లి) : మంత్రిగారిని తమ ద్వారా అడిగేదేమంటే, మొన్న వర్షాలు పడ కపోవడం వల్ల విత్తనాలు వేసుకుని నష్టపోయారు. వారికి నూరు శాతం విత్తనాల పరిహారం ఇస్తారా? పంటల భీమా గురించి మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో రకరకాలు ఇచ్చారు. గ్రామం యూనిట్‌గా ఖమ్మంలో వరికి ఇచ్చారు. వేరే పంటలు అంటే మిర్చికి మండల యూనిట్‌గా ఇచ్చారు. అలాకాక జిల్లా యూనిట్‌గా ప్రకటిస్తే అందరికి నష్టపరి హారం వస్తుంది. వరికి మాత్రమే వస్తుంది. కొన్ని జిల్లాల్లో మొక్కజొన్నకు, అనంతపురంలో వేరుశనగకి ఇచ్చారు. ఈ పంటల భీమా గ్రామాన్ని యూనిట్‌అనో మండలాన్ని యూనిట్‌అనో చెప్పడం వల్ల రైతు ముందుకు రావడం లేదు. గ్రామపంచాయితీ యూనిట్ చేసుకుంటూ, అన్ని పంటలకు వచ్చేట్లు చేయాలి. ఒక్కో ప్రాంతానికి ఒక్కో పంట అంటే రైతులు ముందుకు రావడం లేదు. దానివల్ల రైతులు నష్టపోతున్నారు. దీనిని ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లి) : గతంలో ఏ పంట నష్టపరిహారం వచ్చిందో దానిని అధికారుల వద్దనే ఉంచుకున్నారు. వరంగల్ జిల్లాలో జనగాం మండల పరిషత్తు సమావేశంలో ఇంతవరకూ డిస్ట్రిబ్యూట్ చేయలేదు. ఎందుకు ఆపారని అంటే సమాధానం లేదు. వివరాలు తెప్పించుకొని ప్రభుత్వం నుండి సబ్సిడీ నష్టపరిహారం వస్తే తక్షణమే పంపించే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, కొన్ని ఫిగర్స్ గౌరవసభ్యులు సమాచారం కొరకు కంపారిజన్ కొరకు ఇస్తు న్నాను. 1999 నుండి 2004 వరకూ 5 సంవత్సరాలు ఇన్‌పుట్ సబ్సిడీ రూ..275 కోట్లు రైతాంగానికి ఇవ్వడం జరి గింది. 5సంవత్సరాల క్రితం 2004-09 వరకూ ఇన్‌పుట్ సబ్సిడీ రూ.645 కోట్లు రైతాంగానికి ఇవ్వడం జరిగింది. అంటే 300 శాతం ఎక్కువ ఇవ్వడం జరిగిందని తెలియచేస్తున్నాను. ఇన్సూరెన్స్ కూడా 1999-2004 వరకూ రూ.700 కోట్లు రైతాంగానికి ఇచ్చాము. రబీ ఇన్‌క్లూడ్ కాలేదు. 2004-2009 ఖరీఫ్ వరకూ రూ.1,961 కోట్లు రైతాంగానికి రాష్ట్రంలో ఇన్సూరెన్స్ ద్వారా ఇవ్వడం జరిగింది.

ఉ.10.30

అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న ఆదర్శ రైతులను, వారితోపాటు ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా పంటల బీమా విషయంలో మోటివేట్ చేద్దామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు గౌరవ సభ్యులను అభినందిస్తున్నాను. గుంటూరు లాంటి కొన్ని జిల్లాలలో కొంతమంది రైతులు పంటల బీమా విషయంలో ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించే దాని మీద కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం జరిగింది. దీని వల్ల రైతులు నష్టపోతారు కాబట్టి, ప్రీమియం కూడా చాలా తక్కువగా ఉంటుంది కాబట్టి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క రైతును ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టమని అపీల్ చేసే విషయంలో మనమంతా ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. జిల్లాలోని ఒక రకమైన పంటకు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని చేస్తున్నారని, మరికొన్ని రకాల పంటలకు మండలాన్ని యూనిట్‌గా, మరికొన్ని పంటలకు జిల్లాని యూనిట్‌గా తీసుకొని చేస్తున్నారని గౌరవ సభ్యులు అన్నది వాస్తవమే అని తెలియచేస్తున్నాను. గ్రామాన్ని యూనిట్‌గా పంటల బీమాను అమలుపరుస్తున్నటువంటి రాష్ట్రం దేశంలో మరేది లేదు. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా జిల్లాలో ప్రధానమైన పంట ఏది ఉందో దానిని గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పంటల బీమాను సక్సస్‌ఫుల్‌గా అమలుచేస్తున్నాం. మిగతా పంటలకు మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నాం. అరటి తోటలు లాంటి వాటికి జిల్లాను యూనిట్‌గా తీసుకుంటున్నాం. ఈ పద్ధతి ప్రస్తుతం కొనసాగుతోంది. గౌరవ సభ్యులు కోరుతున్నట్లుగా, రాబోయే రోజుల్లో మరిన్ని పంటలకు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పంటల బీమా పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్న విషయాన్ని సభ దృష్టికి ఈ సందర్భంగా తీసుకువస్తున్నాను. We will try to take it up also. దీని కన్నా మరింత మేలైనటువంటి 'పంటల వాతావరణ బీమా పథకాన్ని' ఈ సంవత్సరంలో కొత్తగా ప్రారంభించబోతున్నాం. మొదటిసారిగా గుంటూరు జిల్లాలో దీనిని వచ్చే రెండు రోజుల్లో ప్రారంభించబోతున్నాం. గుంటూరు జిల్లాలో మిర్చి పంట కోసం ఇప్పటికే 44 వాతావరణ కేంద్రాలను కూడా ఏర్పాటుచేయడం జరిగింది. రైతులు పంట నష్టపోయారా లేదా అనే విషయాన్ని చూడకుండా, ఈ వాతవరణ కేంద్రంలో గాలి ఎక్కువగా ఉందా, తక్కువగా ఉందా, గాలిలో తేమ ఎక్కువైందా, తక్కువైందా, వర్షం ఎక్కువ అయిందా, తక్కువ అయిందా, అనే విషయాలను గమనిస్తాయి. ఇవన్నీ కూడా రకరకాల వేరియేషన్‌లో ఉన్నా కూడా కొన్ని పారామీటర్స్‌ను ఫిక్స్ చేయడం జరిగింది. ఈ సంస్థ ద్వారా మిర్చి పంటను నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇచ్చే విధంగా గుంటూరు జిల్లాలో మొదటిసారిగా ప్రారంభించబోతున్నాం. ఇది బాగా సక్సెస్ అయితే రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు కూడా ఈ పథకాన్ని వర్తింప చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అల్టిమేట్‌గా, రైతు ఏ మేరకు పంట నష్టపోతారో ఆ మేరకు నష్టపరిహారాన్ని చెల్లించడానికి ప్రభుత్వాలు ఈరోజున బాధ్యతగా తీసుకుంటున్నాయి. దీనికి మీరందరు కూడా సహకరించాలని కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ : రాజకుమారి గారూ, దయచేసి కూర్చోండి, ఇప్పటికి సభ ప్రారంభమై 35 నిమిషాలు అయింది. ఇంకా చాలా ప్రశ్నలున్నాయి.

<u>గిరిజన ప్రాంతాలలోని ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయలు</u>

ప్రశ్న నం. 183 (2402)

శ్రీ కె.ఆర్. ఆమోస్ (అసెంబ్లి) :

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్న నైవాసిక, ఆశ్రమ పాఠశాలల సంఖ్య ఎంత;
ఆ) ఆ పాఠశాలలలో నీరు, పారిశుద్ధ్యం వంటి కనీస ప్రాథమిక సౌకర్యాలను కల్పించడం జరిగిందా;
ఇ) షెడ్యూలు ప్రకారం క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరుగుతున్నదా?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ పి. బాలరాజు)ః

అ) గిరిజన ప్రాంతాలలో 167 గిరిజన సంక్షేమ నైవాసిక విద్యా సంస్థలు, 551 గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలు పనిచేస్తున్నాయి.
ఆ) అవునండీ.
ఇ) అవునండీ.

మిస్టర్ చైర్మన్ ః ఆమోస్ గారూ, please put your supplementary.

శ్రీ కె.ఆర్. ఆమోస్ ః అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో 718 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలున్నట్లు, అన్నింటికి మంచి సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఉంది. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మొత్తం ఎంతమంది పిల్లలు చదువుతున్నారు, వీరికి ప్రొటెక్టెడ్ వాటర్‌ను సప్లయి చేస్తున్నారా, వేరే పద్ధతిలో ఈ గిరిజన ఆశ్రమ పాఠశాలలకు త్రాగునీటిని అందిస్తున్నారా అనేది మొదటి ప్రశ్న. రెండవ ప్రశ్న, ఈ మధ్యకాలంలో మన్యంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉంటున్న చాలా మంది పిల్లలకు మలేరియా వచ్చి బాధ పడుతున్నట్లు పేపరులో వచ్చింది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ముఖ్యంగా అడ్డతీగల మండలం పసలపాలెంలో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న చాలామంది గిరిజన పిల్లలకు మలేరియా జ్వరం వచ్చినట్లు పేపర్లో వచ్చింది. ఈ రెండు విషయాల మీద మంత్రి గారిని సమాధానం చెప్పమని మీ ద్వారా కోరుతున్నాను. మరొక అంశం, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరికి దోమ తెరలను సరఫరా చేస్తున్నారా? సమాధానం చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, మిగతా విషయాల మీద మాట్లాడటానికి అవకాశం ఇస్తారు కాని గిరిజనుల సంక్షేమ విషయానికి వచ్చే సరికి సమయం లేదంటారు.

MR. CHAIRMAN: I am not allowing anyone. You know today's agenda.... I have no objection, I will sit up to 5 'O' clock.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) ః అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు సభ్యుల డ్యూటీలు, బాధ్యతల మీద సమాధానం ఇవ్వాల్సి ఉంది. తరువాత మనం బయటకు వెళ్లే ప్రోగ్రాం ఉంది కాబట్టి త్వరగా పూర్తి అయ్యేటట్లు చూడండి. మీతో మేము సహకరిస్తాం.

మిస్టర్ చైర్మన్ ః సభ్యులు అది చెపుతున్నారు. ఇది చెపుతున్నారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, అన్ని ప్రశ్నలకు సిగ్నటరీ వరకు సప్లమెంటరీలను అనుమతించి క్లోజ్ చేయండి.

మిస్టర్ చైర్మన్ : నేను అదే చెపుతున్నాను. మీరు మీ మెంబర్లకు చెప్పండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, గిరిజన విద్యా వికాస్ కేంద్రాలను తగ్గించి ఆశ్రమ పాఠశాలలుగా మార్చే ప్రతిపాదన ఏమైనా ఉందా? రెండవది, పాఠశాలల వారీగా పిల్లల సంఖ్య ఇస్తే బాగుండేది. డ్రాప్ అవుట్స్ చాలా ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి ఏమైనా వచ్చిందా? మూడవది, ఒక తెగ కోసం ఒక ఏరియాలో పెట్టినటువంటి ఆశ్రమ పాఠశాలల్లో ఆ తెగ వారికి ప్రత్యేకమైన రిజర్వేషన్ ఏమైనా ఉందా? ఇతరులు కూడా వచ్చి ఈ పాఠశాలల్లో చేరడం వల్ల అక్కడ ఆ తెగ వారు మైనార్టీలుగా మారే పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ చైర్మన్ : సభ్యులు ప్రధాన ప్రశ్నకు సంబంధించి మాత్రమే ఉప ప్రశ్నలు అడగండి. ఆమోస్ గారు అడిగింది పారిశుద్ధ్యం, ఆరోగ్యం గురించి అడిగారు. ప్రశ్న వేసిన సభ్యులే మంత్రి గారి సమాధానంతో తృప్తి చెందారు. సుబ్రహ్మణ్యం గారూ, కూర్చోండి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, ఈ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సబ్జెక్ట్ వారీగా ఉపాధ్యాయులున్నారా తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ చైర్మన్ : సుబ్బారెడ్డి గారూ, ఉపాధ్యాయుల గురించి అయితే మీరు సెపరేట్‌గా ప్రశ్న అడగండి. రోశయ్య గారిని ఉద్దేశించి, ఎక్కడ సార్, మరల 12.30 గంటలకు బయటకు వెళ్లాలి. బాలరాజు గారూ, సభ్యులు అడిగిన దానికే సూటిగా సమాధానం చెప్పండి.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద 272 గురుకుల పాఠశాలలు, 599 ఆశ్రమ పాఠశాలలు, 442 గిరిజన వసతి గృహాలున్నాయి.

మిస్టర్ చైర్మన్ : లక్ష్మణరావు గారూ, అర్థం చేసుకోండి. పాఠశాలల సంఖ్య, పారిశుద్ధ్యం, ఆరోగ్యం గురించి అడిగారు. మంత్రి దానికి జవాబు ఇచ్చారు. You want to connect this question to different discussion. సభ్యుల దగ్గర చాలా మెటీరియల్ ఉంది. Please do not exhibit your talent here. Now, I stick to the guidance of the Leaders. ఈ రోజు 12.30 గంటలకు బయటకు వెళ్లాల్సిన పని ఉంది కాబట్టి అదే పనిగా అడిగితే సమయం ఎలా సరిపోతుంది? You have no restrictions and every restriction is on me only. ప్రతిరోజు సభ్యులకు ట్రైనింగ్ ఇవ్వవలసి వస్తోంది.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, గిరిజనుల సంక్షేమ విషయంలో ప్రభుత్వం పరంగా తీసుకుంటున్న చర్యలన్నింటిని వివరించడానికి సిద్ధంగా ఉన్నా అధ్యక్షుల వారి అనుమతితో సభ్యులడిగిన ప్రశ్నల వరకే సమాధానం తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 2,91,830 మంది ఉన్నారు. మామూలుగా అయితే రాష్ట్రం మొత్తం మీద దాదాపు 4,80,000 వరకు గిరిజన విద్యార్థులున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్నటువంటి పాఠశాలలు కాని, ఆశ్రమ పాఠశాలలు కాని, రెసిడెన్షియల్ స్కూల్సు కాని, ప్రభుత్వ రంగ సంస్థలు కాని, ప్రభుత్వ పాఠశాలలు కాని, ఇతర జిల్లా

పరిషత్ స్కూల్స్‌లో కాని మొత్తం మీద దాదాపు 12 లక్షల మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉచిత విద్యా సౌకర్యాలు పొందడం జరుగుతోందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఉ.10.40

గౌరవ సభ్యులు అడిగినట్లు ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఉన్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు శానిటేషన్ పరంగా, డ్రింకింగ్ వాటర్ పరంగా ఆరోగ్య పరంగా ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొని, తగు సదుపాయాలను కల్పించడం జరుగుతోంది. ఆరోగ్యపరమైన విషయాలకు సంబంధించినంతవరకూ ప్రతి రెసిడెన్షియల్ స్కూలు, గురుకులాలలో ఆడపిల్లలకు సంబంధించి ప్రత్యేకంగా ఒక లేడీ హెల్త్ అసిస్టెంట్‌ను ఏర్పాటు చేయడమైనది. బాలురకు సంబంధించి హాస్టళ్లలో ఆరోగ్య విషయమై ప్రత్యేకమైన మగ హెల్త్ వాలంటీర్లను తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు సుబ్బారెడ్డిగారు అడిగినట్లు టీచర్లకొరత ఉన్నచోట త్వరలో డిఎస్‌సి నియామకం ద్వారా ఈ ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. ఒకవేళ అలా కూడా భర్తీ కానటువంటి పోస్టులను CRP పద్ధతి ద్వారా ఏఏ సబ్జెక్టులలో ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి ఆయా ఖాళీలను కూడా భర్తీ చేయడం జరుగుతుంది. మంచి విద్యను అందరికీ అందించాలనే ఉద్దేశ్యంతో ఈ రకమైన చర్యలను ప్రభుత్వం చేపడుతున్నది. డ్రాపవుట్స్‌కు సంబంధించి వారికి ప్రత్యేకమైన రాయితీలు కల్పించమవుతున్నది. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్న వారిని గుర్తించి వారికి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పనులు కల్పించి తద్వారా డ్రాపవుట్స్ లేకుండా చూడడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమద్వారా తెలియచేస్తున్నాను. మరొక ముఖ్యవిషయం ఏమిటంటే మిని గురుకులాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులకు యాభైనుండి డెబ్భై రూపాయల వరకూ ఇన్సెన్టివ్స్ ఇవ్వడం జరుగుతున్నది. ఈ విధమైన ప్రోత్సాహాన్ని తల్లిదండ్రులకు, పిల్లలకు అందచేస్తూ, గిరిజన విద్యార్థులకు మంచి విద్యను అందించి, సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

## రంగారెడ్డి జిల్లా, మదర్ డెయిరీ నుండి కాలుష్యం

ప్రశ్న నెం. 184 (2850)

సర్వశ్రీ పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, అరికెల నర్సారెడ్డి:

గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలం, కుంట్లూరు గ్రామంలోని మధర్ డైరీ నుండి ప్రవహిస్తున్న నీరు కుంట్లూరు గ్రామపు చెరువును కలుషితం చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ)పశు సంపద వ్యాధులకు, ఇతర జబ్బులకు గురి అవుతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి ) :

అ) అవునండీ. మెసర్స్ మధర్‌డైరీ నుండి కొన్ని వ్యర్థాలు ఆవరణ బయటకు విడుదలై కుంట్లూరు చెరువులో కలుస్తున్నాయి.

ఆ) లేదండీ.

ఇ) యూనిట్‌ను 30-07-2009తేదీన బోర్డు అధికారులు తనిఖీ చేసి, ఆవరణ బయటకి వ్యర్థాలను వదులుతున్నందున యూనిటుకు ఒక నోటీసును జారీ చేశారు. బోర్డు అధికారులు 3-8-09 తేదీన పరిశ్రమను, చుట్టుప్రక్కల ప్రాంతాలను తిరిగి తనిఖీ చేశారు. ఈ పరిశ్రమ ఇటిపిని నిర్వహిస్తున్నదని, శుద్ధి చేసిన వ్యర్థాలను ఆమోదించిన విధానం ప్రకారం మరింత శుద్ధి చేయడం కోసం పాలిషింగ్ పాండ్లలోనికి విడుదల చేయడం జరుగుతున్నదని గమనించడమయింది.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : మదర్ డైరీనుండి వచ్చే వ్యర్థాలతో కంప చెట్లుకూడా చనిపోతున్నాయి. కనీసం 10,15 సంవత్సరాలపాటు నీళ్లు లేకపోయినా బ్రతికే మొక్కలు పరిశ్రమనుండి విడుదలయ్యే వ్యర్థాలతో చనిపోతున్నాయి. ఈ కలుషిత జలాలను చెరువులోకి వదలడం వల్ల మొక్కలేకాదు పశు సంపదకు కూడా తీవ్ర నష్టంకలుగుతోంది. ఆవాస ప్రాంతాలకు ఇంకా కొంత దూరంగా ఈ వ్యర్థాలను వదిలితేబాగుంటుందని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. అక్కడ మరొక డ్రైన్ కూడా వచ్చి కలుస్తోంది. రెండింటివల్ల కాలుష్యం పెరిగిపోయి అక్కడ ఉన్నటువంటి పంటలకు, పశువులను నష్టం కలుగుతోంది. దీనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు సరైన చర్యలు ఎప్పటిలోగా తీసుకుంటారో తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, 30.7.2009న తనిఖీ చేశామని చెబుతున్నాను. వాస్తవానికి శ్రీ పోట్ల నాగేశ్వరరావు నేను స్వయంగా ఈ మధ్యకాలంలో ఖమ్మంనుండి వస్తూ ఆ ప్రాంతాన్ని నాలుగైదు సార్లు చూడడం జరిగింది. దాదాపు 8వేల జనాభా గల ఊరు కుంట్లూరు. ఇండస్ట్రియల్ ఏరియాగా ఆ ప్రాంతం బాగా అభివృద్ధి చెందింది, కొత్తగా కాలేజీలు అక్కడ వస్తున్నాయి. రాజీవ్ స్వగృహ ద్వారా ఇళ్లను కూడా నిర్మిస్తున్నారు. అక్కడ కాలుష్యంతో సర్కారు తుమ్మచెట్లు ఒక్కటికూడా లేకుండా చనిపోయాయి. మంత్రిగారు ప్లాంట్‌ను పెట్టి వ్యర్థాలను శుద్ధి చేయడం జరిగిందని చెబుతున్నారు. కానీ మేము పర్సనల్‌గా అక్కడ మేనేజిమెంటును అడిగితే బయట మునిసిపాలిటీనుండి వచ్చిన డ్రైన్‌వాటర్, మాకు సంబంధం లేదని మథర్ డైరీవారు అంటున్నారు. అసలు అధికారులు తనిఖీకి వెళ్లినమాట వాస్తవమేనా? నిన్న, ఈ రోజు ఉదయం కూడా ఆ వైపునుండి వచ్చాము. అసలు అక్కడ రెండు నిముషాలు కూడా నిలబడే పరిస్థితి ఉండడం లేదు. మంత్రిగారిని స్వయంగా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. అసలు ఇది మదర్ డైరీవారికి సంబంధించినదా, లేక మునిసిపాలిటీ వారికి సంబంధించినదా అనే విషయాన్ని తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, వారు చెప్పినట్లు గతంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు తనిఖీ చెయ్యకముందు, కుంట్లూరు చెరువులోకి వ్యర్థాలను వదలడం, గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ డ్రైన్‌కూడా లీకేజి గమనించి డెయిరీకి నోటీసు ఇవ్వడం జరిగింది. తిరిగి 03.08.2009 న తనిఖీ చెయ్యడం జరిగింది. ఇప్పుడు అక్కడ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పెట్టుకొని ట్రీటెడ్ వాటర్‌ను పాలిషింగ్ పాండ్స్‌లోకి వదిలి కాంపౌండ్‌లో ఉన్న నలభై ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారు. ప్రస్తుతం పుంట్లూరు చెరువులోకి ఉన్న అర కిలోమీటరు మేర పైప్‌లైన్‌ను తీసివెయ్యడమైనది. మునిసిపల్ వాటర్ వస్తోంది. దానిని ట్రీట్ చేయడానికి 20.5.2009 గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కమీషనరుకు సివరేజ్ బోర్డునుండి రూ. 29కోట్లు రిలీజ్ చెయ్యమని లేఖ వ్రాయడం జరిగింది. సివరేజ్ బోర్డు వారు 36ఎంఎల్‌టి కెపాసిటీ ఉన్న సివరేజ్ ప్లాంట్‌ను రూ.29 కోట్లతో నిర్మించడానికి చర్యలు తీసుకున్నారు. ఇప్పుడైతే డైరీనుండి బయటకు ఎటువంటి వ్యర్థాలు

రావడం లే దు. వాళ్ల కాంపౌండ్‌బయట స్టాగ్నేట్ అయి ఉన్న నీళ్లు కూడా మట్టితో పూడ్చి అక్కడ డ్రై చెయ్యడమైనది.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : డెయిరీనుండి నీళ్లు బయటకు రావడం లేదని అంటున్నారు, కానీ మనకి ఇక్కడ నుండి 15, 20కిలోమీటర్లు ఉంటుంది. ఎలాగైనా అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని చూసి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం వారిని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ట్రీట్‌మెంట్ ప్లాంటుకు కొన్ని స్టాండర్డు పారామీటర్లు ఉన్నాయి. అక్కడ వ్యవసాయానికి పనికొస్తున్నాయంటే అది పొల్యూటెడ్ వాటర్ కాదు. చెట్లన్నీ చనిపోతున్నాయంటే అది డెయిరీ వాటర్‌వల్ల కాదు, మునిసిపల్ సివరేజ్ వాటర్ వల్ల. అందుకోసం సివరేజ్ ప్లాంటుకూడా పెడుతున్నామని ఇప్పుడే చెప్పాను.

## జి.హెచ్.ఎం.సిలో పార్కింగు స్థలాలు

ప్రశ్న నెం. 185 (2380)

శ్రీ బి. చెంగల్ రాయుడు (అసెంబ్లి) :

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) జిహెచ్ఎంసి (జంటనగరాలు)లో కొన్ని పార్కింగు లాట్లను మహిళా వర్కర్లకు కేటాయించిన విషయం వాస్తమేనా;

ఆ) అయితే, అలాటీల సంఖ్య ఎంత;

ఇ)మహిళలకు ఉద్దేశించిన కొన్ని పార్కింగు లాట్లను మునుపటి కాంట్రాక్టర్లు ఇంకా వాడుతున్న విషయం వాస్తవమేనా;

ఈ ) అయితే, సదరు పార్కింగు లాట్లనుండి అనధికారిక కాంట్రాక్టర్లను తొలగించడానికి తీసుకుంటున్న చర్యఏమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి) :

అ) అవునండీ.

పార్కింగు లాట్లను స్వయం సహాయక బృందాల సభ్యులకు కేటాయించడమవుతున్నది.

ఆ) గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను 106మంది మహిళా వర్కర్లకు 76 పార్కింగు లాట్లను కేటాయించింది.

ఇ) లేదండీ.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.50

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో పార్కింగ్ లాట్స్ మొత్తం ఎన్ని ఉన్నాయి? క్రిందటి సంవత్సరం పార్కింట్ లాట్స్ ఫీజు ఎంత వసూలు అయ్యింది? ఒక్కొక్క పార్కింగ్ లాట్‌కు హద్దులు ఏమైనా ఉన్నాయా? అనాథరైజ్డ్ కలెక్షన్స్ ఇప్పటివరకూ కొనసాగుతున్న విషయం వాస్తవమేనా? మోర్, రత్నదీప్, ఫుడ్ వరల్డ్ వంటి సూపర్ మార్కెట్ల వద్ద ఉన్న కొన్ని పార్కింగ్ ఏరియాలని క్లోజ్ చేశారు. ఇవి తిరిగి పునరుద్ధరించబడ్డాయి. ఈ లోపల ఆ షాపుల వాళ్లు పార్కింగ్ ఏరియాలను ఏర్పాటు చేసుకున్నారా? ఈ మధ్య నేను ఒక హోటల్‌కి వెళ్ళి భోజనం చేస్తుంటే కొంతమంది మా దగ్గరకు ఫీజు కలెక్షన్‌కి వచ్చారు. ఏ ఏరియా మీకు ఇచ్చారంటే ఒక ఏరియా చూపించారు. కానీ ఆ ఏరియాలో అతని పేరు లేదు. అనాథరైజ్డ్‌గా ఈ ఏరియాలో చొరబడి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ కలెక్షన్స్ ఎక్కువగా ఉంటున్నాయి కావున వీటిమీద తగు చర్యలు తీసుకుంటే మున్సిపాలిటీకి మంచి కలెక్షన్స్ వస్తాయని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో మొత్తం మీద మనకి 197 పార్కింగ్ లాట్స్ ఉన్నాయి. అందులో 76 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్సులోని ఉమెన్ వర్కర్స్‌కి కేటాయించడం జరిగింది. 50 పార్కింగ్ లాట్స్ మెన్ వర్కర్స్‌కి అలాట్ చేయడం జరిగింది. 71 పార్కింగ్ లాట్స్‌కి వేకెన్సీ ఉంది. వీటికి కూడా వయబులిటీ లేదని చెప్పి కొంత మేము ప్రయత్నం చేసినప్పటికీ ముందుకు రాకపోగా దీనిని తిరిగి కొంత వయబులిటీ ప్రోగ్రాం క్రింద తీసుకుని కొంత రేట్లు సవరించి టెండర్లు పెట్టడానికి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ క్రింద ముందుకు వచ్చిన వారికి ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. గౌరవ సభ్యులు అడిగినట్లు సంవత్సరానికి 76 ఉమెన్ వర్కర్స్‌కి, 50 మెన్ వర్కర్స్‌కి పార్కింగ్ లాట్స్ ఇవ్వడం జరిగింది. ఇందులో 76 మహిళా వర్కర్లకు ఇచ్చిన దానిలో రూ.42లక్షలు జిహెచ్‌ఎంసికి వస్తుంది. ఇందులో మొదటి ఆరు మాసాలకు రూ.21లక్షలు రావలిసి ఉంది. ఇప్పటికే సుమారు రూ.13లక్షలు వసూలైంది. మిగిలినది వసూలు చేస్తున్నాము. గతంలో ఈ విధానం ఉండేది కాదు. గతంలో పరిస్థితులు ఏవిధంగా ఉండేవంటే జిహెచ్‌ఎంసినే ఈ పార్కింగ్ లాట్స్‌ని కంట్రోలు చేసే పరిస్థితి ఉండేది. అప్పుడున్నటువంటి కాంట్రాక్ట్ సిస్టం ద్వారా దాదాపు రూ.2కోట్లు జిహెచ్‌ఎంసి ఎదురు డబ్బులు కట్టే పరిస్థితి ఉండేది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారి స్థాయిలో సమావేశాలు జరిగాక పార్కింగ్‌లాట్స్‌కి ఎక్కడైనా టెండర్లు పెట్టినప్పుడు జిహెచ్‌ఎంసికి ఆదాయం రావాలిగాని, తిరిగి ఎదురు ఇచ్చేటటువంటి విధానం ఏమిటని క్షుణ్ణంగా పరిశీలన చేయడం జరిగింది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు సమీక్ష చేసిన తరువాత దాదాపు 106 సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల వారిని గుర్తించడం జరిగింది. అనాదిగా ఉంటున్న మెన్ వర్కర్స్‌కి 50 పార్కింగ్ లాట్స్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం రెండుకోట్ల రూపాయలు జిహెచ్‌ఎంసి ఇవ్వడానికి బదులు తిరిగి కార్పొరేషన్‌కే రూ.42లక్షలు ప్రతి సంవత్సరం ఆదాయం వచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గౌరవ సభ్యులు కొన్నిచోట్ల అనాథరైజ్డ్‌గా పార్కింగ్ ఫీజు కలెక్ట్ చేస్తున్నారని అన్నారు. స్పెసిఫిక్ ఏరియా ఏమిటో వారు చెబితే దానిమీద తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాము. అంతేగాక అటువంటి పార్కింగ్ లాట్ ఎవరికి ఎలాట్ చేశామో అనాథరైజ్డ్ కలెక్షన్ జరిగిందని నిర్ధారణ అయితే వారిని వెంటనే టెర్మినేట్ చేయడానికి నిర్ణయం తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

<u>మెస్ చార్జీల పెంపు</u>

ప్రశ్న నెం. 186 (2683)

సర్వశ్రీ చుక్కా రామయ్య, కచ్చా జార్జి విక్టర్ (తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి), దాచూరి రామిరెడ్డి:

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, నైవాసిక పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత ;
ఆ) మెస్ ఛార్జీల నిమిత్తం ఒక్కో విద్యార్థికి చెల్లిస్తున్న మొత్తమెంత ;
ఇ) ధరల పెరుగుదల కారణంగా ప్రస్తుతం చెల్లిస్తున్న మెస్ ఛార్జీల మొత్తం చాలినంతగా లేదన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ;
ఈ)అయితే, సదరు మొత్తాన్ని పెంచే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పి. సుభాస్ చంద్రబోస్)

అ) సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో 2,53,413 మంది విద్యార్థులు చదువుతున్నారు. సాంఘిక సంక్షేమ నైవాసిక పాఠశాలలలో 1,43,352 మంది విద్యార్థులు చదువుతున్నారు.
ఆ) III వ తరగతి నుండి VII వ తరగతి వరకు ఒక్కో బోర్డరుకు నెలకు రూ.475 /- లు, VII వ తరగతి నుండి X వ తరగతి వరకు ఒక్కో బోర్డరుకు నెలకు రూ.535 /- లను మెస్ ఛార్జీల నిమిత్తం చెల్లించడమయింది.
ఇ) లేదండీ.
ఈ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చుక్కా రామయ్య :- అధ్యక్షా, ధరలు పెరిగినందువలన పప్పు లేకుండా చారు మెతుకులు పిల్లలకు పెడుతున్నారు. అది నిజమా, కాదా అని మిమ్మల్ని అడగదలచాను. రెండవది ప్రక్కన ఉన్న నవోదయ స్కూల్‌లో ఒక్కొక్క పిల్లవానికి రూ.25లు ఇస్తున్నట్లు మీకు తెలుసునా అని అడగదలచాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి :- అధ్యక్షా, ధరలు పెరిగిన విషయంలో మెస్ ఛార్జీలు పెంచవలసిన అవసరం లేదని మంత్రిగారన్నప్పుడు ఏ ప్రాతిపదికన ఆయన అన్నారో మాకు అర్థం కావడం లేదు. రూ.475లు, రూ.535లు ఏ రోజున నిర్ణయించారు? ఈ మధ్య కాలంలో ధరల పెరుగుదల ఎంత వచ్చింది? ధరలు పెరిగినప్పుడు కనీసం ఆ లెవెల్ మెయిన్‌టెన్ చెయ్యాలన్న బాధ్యత ఉందా, లేదా కొంచెం సైంటిఫిక్‌గా ఆలోచించి చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) :- అధ్యక్షా, క్రిందటి వారం ప్రకాశం జిల్లాలో డిఆర్‌సి మీటింగ్‌లో ఇన్‌ఛార్జ్ మంత్రిగారు, నేను, ఆ జిల్లా కలెక్టరు ఒంగోలులో ఉన్నటువంటి తూర్పుపాలెంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్‌ని విజిట్ చేయడం జరిగింది. అక్కడ పిల్లలకి భోజనాలు సరిగా లేవని మంత్రిగారు ఫీలయ్యారు. అక్కడున్నటువంటి అధికారులను పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూని మారుస్తున్నారాఅని అడిగారు. డిడిగారు, అక్కడున్న అధికారులు మళ్ళీ కొటేషన్ తీసుకున్నారు. నిన్నటి రోజున నేను ఒంగోలులో డిడిగారిని పిలిచి మాట్లాడడం జరిగింది. కొంతమంది కలెక్టర్లు పెరిగిన ధరలకు అనుగుణంగా స్పెషల్‌గా కొటేషన్లు తీసుకున్నారు ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా, లేదా! లేకపోతే అన్ని జిల్లాలలో ఈ విధంగా చేయవలసినవసరం ఉంది.

ధరలు విపరీతంగా పెరిగాయి. పిల్లలకి ఆహారం సరిపోవడం లేదు. అందుకు సంబంధించి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. సుభాస్ చంద్రబోస్ :- అధ్యక్షా, స్టాండర్డ్ క్యాలరిక్ వాల్యూస్‌ను ఒకసారి పరిశీలన చేసినట్లయితే పిల్లలు ప్రతి ఒక్కరికి 07-09 సంవత్సరముల వయస్సు వారికి 2,442 క్యాలరీలు, అదే విధంగా 10-12 సంవత్సరాలకి - 2,668; 13-15 సంవత్సరాలకి - 2,775, 16-18 సంవత్సరాలకు 2,675 క్యాలరీలు అవసరంగా ఉండాలి. ఇప్పుడు సప్లై చేసే యావరేజ్ క్యాలరీస్ వాల్యూ 2,660. డైట్ గురించి తీసుకున్నట్లయితే గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత 20-25 శాతం మొట్టమొదటిసారిగా పెంచడం జరిగింది. 7 సంవత్సరముల తరువాత డైట్ ఛార్జెస్ పెంచడం జరిగింది.

ఉ. 11.00

అంటే, రాజశేఖర్‌రెడ్డిగారు మొదటిసారి ముఖ్యమంత్రి అయినపుడు 25 శాతం డైట్ ఛార్జీలను పెంచడం జరిగింది. ఆ తర్వాత మళ్లీ 1-4-2008వ తేదీన 40.50 శాతం పెంచడం జరిగింది. అంటే ఇప్పటి వరకు మొత్తం రూ.65.70 శాతం డైట్ ఛార్జీలను పెంచడం జరిగింది రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత. ధరలు పెరిగిన మాట వాస్తవం. నేను కాదనడం లేదు. దాన్ని దృష్టిలో పెట్టుకునే, మా గౌ.ఆర్థిక శాఖామాత్యులు రోశయ్యగారు గత సంవత్సరం expenditure కోసం రూ.305.46 కోట్లు only for mess, ఇచ్చారు. This is not for the entire maintenance. ఈ సంవత్సరం అలొకేషన్ చూసినట్లయితే రూ. 380.32 కోట్లు అంటే 74.86 కోట్ల రూ.లు అదనంగా మంజూరు చేశారు. పెరిగిన ధరల్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైతే అప్పుడు రిలీజ్ చేయడం కోసమని. కాబట్టి, keeping in view the increase in the prices, the Hon'ble Finance Minister has allocated excess amount. ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికీ, మిగతా శాఖల్లో కొంత కొంత మొత్తాలు తగ్గించినప్పటికీ, సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన వసతి గృహాల నిర్వహణ కొరకు నిధుల్ని ఇంకా పెంచడం జరిగింది. తగ్గించే కార్యక్రమాన్ని మా ఆర్థిక మంత్రిగారు చేయలేదు. అందుచేత పెరిగిన ధరలకనుగుణంగా, స్టాండర్డ్ కాల్యరిక్ వాల్యూస్‌ను దృష్టిలో పెట్టుకుని మేము విద్యార్థులకు ఫుడ్ సప్లయ్ చేస్తున్నాము.

శ్రీ చుక్కా రామయ్య : ధరలు పెరిగాయని మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. అదే విధంగా డబ్బు కూడా పెంచామని ఒప్పుకుంటున్నారు. నేను గ్లేరింగ్ కేసు ఒకటి చెపుతాను. ఒకసారి మేము, మీరు అక్కడకు కలిసి వెళదాం. చార్లో ఎక్కడైనా పప్పు ఉందేమో చూసి వద్దాం. చార్లో పప్పు లేనప్పుడు విద్యార్థులకు ఏ విధంగా మీరు క్యాలరిక్ ఫుడ్ అందిస్తున్నారు?

శ్రీ పి.సుభాష్ చంద్రబోస్ : అక్కడో, ఇక్కడో అటువంటి ఒకటి రెండు కేసులుండొచ్చు.

శ్రీ చుక్కా రామయ్య : అక్కడో, ఇక్కడో అని కాదు. కీసరగుట్ట వద్ద ఉన్న హాస్టల్‌కు వెళ్లి చూసి వద్దాం.

శ్రీ పి.సుభాష్ చంద్రబోస్ : నేను అక్కడకు వెంటనే అధికారుల్ని పంపించి చెక్ చేయిస్తాను.

శ్రీ చుక్కా రామయ్య : ఒక్క హాస్టల్ అని కాదు, నా పని హాస్టళ్లు తిరగడమే. మీ పని కూడా హాస్టళ్లు తిరిగి రావడమే. నేను అన్ని హాస్టళ్ల గురించి చెప్పగలను.

శ్రీ యలమంచిలి వెంకట గోపాల రాజేంద్ర ప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులు పెంచామని చెప్పారు. చాలా సంతోషం. రూ.78 కోట్లు పెంచామన్నారు. అయితే బడ్జెట్‌లో పెట్టడం వల్ల పెద్దగా ఉపయోగం ఉంటుందని నేను అనుకోను. పెట్టిన దాన్ని ఖర్చు చేస్తారా? పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచుతారా? ప్రస్తుతం రూ. 475, రూ.535 ఇస్తున్నామని చెప్పారు. బడ్జెట్‌లో మీరు డబ్బులు పెట్టినంత మాత్రాన ఖర్చు పెట్టవచ్చు, పెట్టకపోవచ్చు. జి.ఓ. ఇష్యూ చేయండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) : అధ్యక్షా, నేను సూటిగా అడిగేదేమిటంటే, మెస్ ఛార్జీలు పెంచుతారా లేదా? మంత్రిగారు చెప్పింది ఏమిటి, బడ్జెట్‌లో కేటాయింపులు పెంచామని. మేము అడిగిన దానికి, మంత్రిగారు చెపుతున్న దానికి సంబంధం లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచుతారా లేదా చెప్పమనండి. ఈ మధ్య కాలంలో ప్రజా ప్రతినిధులందరూ హాస్టళ్లు విజిట్ చేస్తున్నారు. ఆ సందర్భంగా వాళ్లకు ఏమైనా ఫిర్యాదులు అందాయా? ఎన్ని ఫిర్యాదులందాయి? వాటి మీద తీసుకున్న చర్యల వివరాలు చెప్పండి.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, this question pertains to enhancement of mess charges. దాని విషయంలో చెప్పాను. ఇంకా వారికేదైనా ఇన్‌ఫర్మేషన్ కావాలంటే పాస్ ఆన్ చేస్తాను. ఇప్పుడు గౌ.సభ్యులు expenditure విషయంలో అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత అయిదు సంవత్సరాల్లో చేసిన expenditure ను ఒకసారి వారిని చూడమనవలసిందిగా కోరుతున్నాను. 2000-01 సంవత్సరం నుండి ..........

(శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మీరు ఎక్స్‌పెండేచర్ విషయంలో మమ్మల్ని శంకించారు కాబట్టి మేము వివరాలు చెప్పాలి కదా !

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : రాష్ట్ర ఆదాయం 300 శాతం పెరిగిందని చెపుతున్నారు. కాని మెస్ ఛార్జీలను పెంచింది కేవలం 65 శాతమే. మంత్రిగారు out of the way పోతున్నారు .......

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి.సుభాష్ చంద్రబోస్ : మీరు అడిగారు. నేను సమాధానం చెపుతున్నాను. మీరు మమ్మల్ని శంకించారు కాబట్టి వివరాలు చెప్పవలసిన బాధ్యత నా మీద వుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఖర్చు పెట్టే విషయంలో మీకు అనుమానం వచ్చింది. దాన్ని నివృత్తి చేయవలసిన ధర్మం నా మీద ఉంది.

ఎంత ఎక్స్‌పెండేచర్ అవుతున్నది అంటే 2004 సంవత్సరంలో రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం ఏర్పడ్డాక, 2004 నుండి 2009 వరకు రూ. 1120.68 కోట్ల రూ.లు పెట్టడం జరిగింది. This is actual expenditure on mess charges.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

మీరు అడిగారు, నేను చెపుతున్నాను. మీరు వినాలి కదా ! విన్నాక, ఏమైనా సందేహాలుంటే, అడగండి. మధ్యలో లేస్తే ఎలా?

(శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ నుండి అంతరాయం కొనసాగింపు)

MR. CHAIRMAN: I am not giving mike to you. First resume your seat.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మేము సూటిగా అడిగాము.

శ్రీ పి.సుభాష్ చంద్రబోస్ : నేను కూడా సూటిగానే చెపుతున్నాను. వంకర సమాధానాలు చెప్పడం నాకు అలవాటు లేదు. నన్ను పూర్తిగా చెప్పనీయండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖామంత్రి) :అధ్యక్షా, వారు వీరు అని కాదు నేను అందరికీ చేసే విజ్ఞాపన ఒకటే. ఇప్పటి వరకు ఈ సభకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నట్లుగా అక్కడక్కడ వింటూ ఉన్నాము. ఈ రోజు, రేపటితో ప్రస్తుత సమావేశాలు ముగుస్తాయి. ఈ రెండు రోజులు ఆ పేరు చెడగొట్టేదానికి ప్రయత్నం చేయవద్దు. నేను మనవి చేసేది ఒకటే. ఏమిటంటే, రాజేంద్ర ప్రసాద్‌గారు కాని, మరొకరు గాని-ఒక క్వశ్చన్ వేసేటప్పుడు మీకు చాలా ఆలోచనలు ఉండొచ్చు మనసులో, వాటన్నింటిని క్రోడీకరించి ఒక క్వశ్చన్ వేసేటప్పుడు కొంత వరకు మాత్రమే ప్రశ్న వేయగల్గుతారు, మంత్రిగారు కూడా తన దగ్గర అవేలబుల్‌గా ఉన్న సమాచారం వరకు ఇవ్వగల్గుతారు. అయితే ఇక్కడే across the table మా సందేహాలన్నింటికి సమాధానాలు చెప్పాలని, వారు చెప్పినట్లుగా చట్టాలు చేయాలని అంటే ఏ చట్ట సభలోనూ అది జరిగేది కాదు. మనం ఇష్యూని రేయిజ్ చేస్తాము. దాని మీద గవర్నమెంట్ అప్రాప్రియేట్‌గా కన్సిడర్ చేసి, డెసిషన్ తీసుకోవాలి. ఒకరు చెప్పేటప్పుడు ఇంకొకరు ఒక నిమిషం ఆగితే, వివాదమే ఉండదు. దయచేసి సభా హుందాతనాన్ని మనం పరిరక్షించుకుందాం. ప్రశ్న వేసేటప్పుడు ఒకరు వేయండి, నల్గురైదుగురు లేవనక్కర్లేదు. మీరు మాట్లాడండి వారు జవాబు చెపుతారు. వారు జవాబు చెప్పేటప్పుడు మీరు కూర్చోండి.

(శ్రీ చేరుపల్లి సీతారాములు నుండి అంతరాయం)

MR. CHAIRMAN: I am not giving mike to you. ఈ క్వశ్చన్ మీరు వేసింది కూడా కాదు. అయినా నేను అలౌ చేశాను. There must be a limit.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అలౌ చేసినంత మాత్రన అడగకూడదా అధ్యక్షా?

ఉ.11.10

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు అధికారంలోని వచ్చిన తరువాత 2004-09 వ సంవత్సరానికి గాను రూ. 1120 కోట్ల 68 లక్షలు ఎక్స్‌పెండీచర్. ఇది అలకేషన్ కాదు. అదే విధంగా 2000-2004 వరకు రూ.650.22 కోట్లు అంటే డబుల్ ది అమౌంట్ ఎక్స్‌పెండీచర్. సొమ్ముని ఖర్చు చేస్తారా లేదా అన్న అనుమానాన్ని సభ్యులు వ్యక్తం చేశారు. ఖర్చు చేస్తున్నామని వారికి విశదీకరించడానికే ఈ విషయాన్ని చెప్పడం జరుగుతోంది. ఈ సంవత్సరం రూ.74.86 కోట్లు పెరిగింది. This is double the amount of expenditure keeping in view of the increase in prices గౌరవ ఆర్థిక శాఖ మాత్యులు ఎక్స్‌ట్రా అమౌంట్‌ని కూడా అలకేట్ చేశారు. స్టాండర్డ్ కెలోరిక్ వ్యాల్యూ తగ్గకుండా ఫుడ్ సరఫరా చేయుటకు చర్యలు తీసు కోవాలని ఆర్థిక శాఖ మంత్రి చెప్పి, రూ.74కోట్ల ను ఎక్సెస్‌గా అలకేట్ చేశారు. అంతేగానీ ఇవన్నీ కేవలం షోకి చూపించడానికి కాదని తెలియజేస్తున్నాను. అవసరమైనప్పుడల్లా రిలీజ్ చేసి ఖర్చు చేస్తాము.

Mr. CHAIRMAN : Next Question 187 (2602). Since the signatory Sri Gidugu Rudra Raju is not present in the House, the question is deemed to have been answered.

<u>కోనసీమలోని కొబ్బరి రైతుల సమస్యలు</u>

Q. No.187 (2602)

SRI GIDUGU RUDRA RAJU (EAST GODAVARI):

Will the Minister for Agriculture, Horticulture be pleased to state:

a) Whether it is a fact that Coconut Farmers in Konaseema Area are facing troubles due to scarcity of coconut pluckers (Dimpu Karmikulu);
b) If so, whether there is any proposal to provide facilities to them on par with Toddy Tappers; and;

c) Whether there is any proposal to supply new implements to them for climbing coconut trees?

MINISTER FOR AGRICULTURE, HORTICULTURE (SRI N. RAGHUVEERA REDDY):

a) Yes Sir.
b) No Sir. Coconut Development Board (Government of India) conduct training on Palm climbing and plant protection on coconut for the traditional climbers.
c) No Sir.

<u>రాష్ట్రంలో జాతీయ ఉద్యానవనాలు, జంతు ఉద్యానవనాలు</u>

ప్రశ్న నెం. 188 (3003) శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి (చిత్తూరు):

గౌరవనీయులైన అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో జాతీయ పార్కులు, అభయారణ్యాలు, జంతు ప్రదర్శన శాలలు ఎన్ని వున్నాయి :

ఆ) వాటిని అభివృద్ధి పరచడానికి, వాటిని ప్రకటించిన ఉద్దేశాలను నెరవేర్చడానికి తీసుకుంటున్న, చర్యలేమిటి?

అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి )

అ) రాష్ట్రంలో 21 వన్య ప్రాణుల అభయారణ్యాలు, 6 జాతీయ పార్కులు, 3 జంతు ప్రదర్శన శాలలు ఉన్నాయి.

ఆ) ప్రాజెక్టు పులి, ప్రాక్టు ఏనుగు పథకాలతోపాటు కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రిందగల నిధులతో అధిక జీవ సంబంధ వైవిధ్యంతో, అధిక ప్రాధాన్యత రక్షిత ప్రాంతాలను అభివృద్ధిపర్చడమైంది. సాధారణ రాష్ట్ర ప్రణాళిక పథకం, 12వ ఆర్థిక సంఘం క్రింద ఇతర రక్షిత ప్రాంతాలను అభివృద్ధి పరచడమైంది.
2008-09 లో కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద రూ.227.34 లక్షలను, సాధారణ రాష్ట్ర ప్రణాళిక, 12వ ఆర్థిక సంఘం పథకాల క్రింద రూ.602.00 లక్షలను ఖర్చు చేయడమయింది. స్థానిక తెగల వారి నుండి యానిమల్ ట్రాకర్లు, ప్రొటెక్షన్ వాచర్లను వినియోగించడంతోపాటు సంరక్షణ చర్యల కోసం బడ్జెటును వినియోగించడమయింది. నీటి గుంటలను అభివృద్ధి పరచడం, చెడు కలుపు మొక్కలను తొలగించడం, అగ్ని ప్రమాదాల నివారణ వంటి సహజ స్థలం అభివృద్ధి చర్యలను చేపట్టమయింది. వన్య ప్రాణుల దాడుల వంటి సంఘటనలలో బాధితులకు నష్టపరిహారం చెల్లించడం ద్వారా మనిషి – జంతువు మధ్య విరోధం తగ్గేలా చూడడమయింది. వన్యప్రాణుల సంరక్షణ నిమిత్తం సాధారణ ప్రజల్లో వన్యప్రాణులపై అవగాహన, వాటి పట్ల జాగృతి కల్పించే ఉద్దేశ్యంతో, 2008-08 లో రూ.144.80 లక్షలు ఖర్చు చేయడం ద్వారా రాష్ట్రంలో అన్ని (3) జంతు ప్రదర్శన శాలలను నిర్వహించడమయింది.

SRI R. REDDAPPA REDDY: Sir, I would like to know from the Hon'ble Minister whether apart from the routine annual maintenance and activities, does the department have any long term plan to develop these national parks, wild life sanctuaries and zoological parks so as to attract more number of people and fulfill objectives of educating people about wild life and environment. I want to know whether there is any long term plan.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ఈ నేషనల్ పార్క్, వైల్డ్ లైఫ్ పార్క్స్ దాదాపు 13,578లక్షల హెక్టార్స్‌లో విస్తరించి ఉంది. మన జియోగ్రాఫికల్ ఏరియా తీసుకొంటే, 4.72 శాతం లేదంటే, 23.2 శాతం ఫారెస్ట్ ఏరియాలో, ఈ నేషనల్ పార్క్, వైల్డ్ లైఫ్ శ్యాంక్చురీస్ ఉన్నాయి. వీటి కోసం అనేక చర్యలు చేపడుతున్నాము. ముఖ్యంగా habitat improvement and eco-restoration క్రింద green fodder development, development of water bodies, salt lakes, weed removal, అంటే పనికి రాని చెట్లను తీసివేయడం, miscellaneous growth clearance, gap planting with useful trees ఇంకా ప్రొటెక్షన్ మెజర్స్ వచ్చి construction of boundary pillars, engaging protection watchers, establishment of patrol teams, appointing fire protection measures, improvement of water bodies క్రింద, making available free flow of water, weed removal దీని క్రింద ఖర్చు 2004-05 నుండి 2008-09 వరకు రూ.29.75లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 'నాగార్జునసాగర్ టైగర్ శ్యాంక్చురీ'కి రూ.11 కోట్లు NRGS క్రింద

మంజూరు చేయడం జరిగింది. జూ పార్కుల విషయాని వస్తే, ఐదు సంవత్సరాల్లో ఐదు కోట్ల68 లక్షల17వేల 700 ఖర్చు చేయడం జరిగింది. జూ పార్క్స్ యొక్క అభివృద్ధి కోసం కొన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. వాటిలో ముఖ్యంగా ఆధునికీకరించాలని, సందర్శకులను ఆకర్షించడానికి కావాల్సిన చర్యలు ఇవి. మోనో రైల్ మూడు జూ పార్కుల్లో పెట్టడం, Large aquarium, డాల్ఫినేరియమ్ అని విశాఖ జూలో పెట్టడం, టైగర్, లైన్ సఫారీలను ఏర్పాటు చేయడం, బ్యాటరీతో పనిచేయు వాహనాలను ఏర్పాటు చేయడం, ఎంట్రెన్స్ ప్లాజా దగ్గర ఫుడ్ కోర్ట్స్ మరియు ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సెంటర్స్‌ని ఏర్పాటు చేయడం ఇవన్నీ చేస్తున్నాము. ఈ శ్యాంక్చురీస్, నేషనల్ పార్క్స్ విషయంలో కొన్ని చర్యలు తీసుకొంటున్నాము. అక్కడ సమస్యలు కల్గించే జంతువులను పట్టుకోడానికి ఈ ప్రాజెక్టుని ఏర్పాటు చేస్తున్నాము. వెటర్నరీ డాక్టర్ ఒకరు ఉంటారు. మత్తు ఇంజక్షన్ వేసే తుపాకీ, వ్యాన్ అన్ని కుడా అక్కడ ఉంటాయి. వన్య మృగాలు జనావాసాల్లోకి రాకుండా ఆటవీ ప్రాంతాల్లో తగు నీటి వసతి ఎర్పాటు చేయాలి. ఇంతవరకు 500 కందకాలను త్రవ్వడం జరిగింది. ఈ సంవత్సరం వాటిని పూర్తి చేస్తాము. ఇప్పటి వరకు తగిన వసతులు జూ పార్క్స్‌లో లేవు. తిరుపతి జూ పార్క్‌కి కాంపౌండ్‌వాల్ కూడా లేదు. అది మంజూరు చేశాము. పనులు ప్రారభించడం జరుగుతోంది. ఇన్‌కం కూడా బాగానే పెరిగింది. గత సంవత్సరంతో పోలిస్తే, నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో నాలుగున్నర కోట్ల రూపాయలు రావడం, విశాఖపట్టణం జూలో ఒక కోటి రూపాయలు రావడం, తిరుపతి జూలో ముప్పై లక్షలు రావడం జరిగింది. లాంగ్ టర్మ్ ప్లాన్ క్రింద అనువైన ప్రదేశాలను గుర్తించి 'ఎకో టూరిజం'ని అభివృద్ధి చేయాలని చేస్తున్నాము. దాదాపు 23 'ఎకో టూరిజం ప్రాజెక్టు'లను రాష్ట్రం మొత్తం మీద ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సెపరేట్‌గా డైరెక్టరేట్ ఆఫ్ ఎకో టూరిజంని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

## <u>ఆరోగ్యశ్రీ క్రింద వైద్యులకు పారితోషికం</u>

ప్రశ్న నెం.189 (2791)

శ్రీ బి. వెంకటరావు (నామినేటెడ్) :

గౌరవనీయులైన ఆరోగ్య శ్రీ, ఆరోగ్య బీమా, 104, 108, వైద్య, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) అరోగ్యశ్రీ పథకం క్రింద వైద్యులు, వైద్య సిబ్బందికి ప్రభుత్వం పారితోషికం చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా :

ఆ) ఆరోగ్యశ్రీ పథకం క్రింద రోగులకు చేసన సేవకుగాను నిమ్స్‌లోని వైద్యులు, వైద్య సిబ్బందికి పారితోషికాన్ని చెల్లించడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా :

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ఆరోగ్య శ్రీ, ఆరోగ్య బీమా, 104, 108, వైద్య, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి (శ్రీ పితాని సత్యనారాయణ)

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) నిమ్స్‌లోని వైద్యులు, ఇతర సిబ్బందికి ఆరవ కేంద్ర సవరించిన వేతన స్కేళ్లతో మాదిరిగా సవరించిన వేతన స్కేళ్లనుఅమలు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. వారు అంగీకరించినట్లుగా,ఆరోగ్యశ్రీ పథకం క్రింద వృత్తిపరమైన ఛార్జీలను నిలిపివేయడమయింది.

శ్రీ బి. వెంకటరావు : అధ్యక్షా, నిమ్స్ లో పనిచేస్తున్న డాక్టర్లకు, స్టాఫ్‌కి ఆరవ వేతన స్కేళ్లతో సమానంగా పే స్కేల్స్ అమలు చేయడం అనేది సంతోషించదగిన విషయం. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అలగే, ఇతర ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ క్రింద ఏదైతే పారితోషికం ఇస్తున్నారో, వారితోబాటు ఈ నిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లకు, సిబ్బందికి ఇవ్వాలి. వేరే ఆసుపత్రుల్లో ఇచ్చి ఇక్కడ ఇవ్వకపోవడమన్నది సరైంది కాదు. ఇది ఎడీషనల్‌వర్క్ కాబట్టి, ఇతర ఆసుపత్రుల్లో మాదిరిగా ఆరోగ్య శ్రీ పథకం క్రింద ఇవ్వాల్సిన పారితోషికాన్ని ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలో కూడా ప్రభుత్వ అసుపత్రులకు సంబంధించిన డాక్టర్స్‌కిగానీ, వారి సిబ్బందికి గానీ, ఈ ప్రైవేటు ఆసుపత్రులకు ఎంతైతే పే చేస్తున్నామో, ప్రభుత్వాసుపత్రికి కుడా అదే రకంగా పేమెంట్ చేయడం ద్వారా, 35% వైద్య సిబ్బంది, ఇతర వైద్యేతర సిబ్బందికి ఇచ్చి ప్రోత్సాహించే కార్యక్రమం ఉంది.

ఉ. 11 . 20

65 శాతం మాత్రమే హాస్పిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఈ ఆరోగ్యశ్రీ ఆదాయాన్ని ఖర్చుచేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో 35 శాతం ఇస్తుంటే నిమ్స్‌లో మాత్రం వారి వైద్య, వైద్యేతర సిబ్బంది గౌరవ ముఖ్యమంత్రిగారిని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఇస్తున్నమాదిరిగా తమకు కూడా జీతాలు పెంచాలని నిమ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అసోసియేషన్ తరఫున రిప్రజెంట్ చేసుకుని ఐదవ పేకమీషన్ రివైజ్డు స్కేల్ పరిధిలో జీతభత్యాలు పెంచితే ఆరోగ్యశ్రీయొక్క అన్సెంటివ్స్ గానీ, ఇతర భత్యాలు గానీ వదులుకుంటామని చెప్పిన మీదటనే ఆన్ పార్ విత్ సిక్స్తు పే కమీషన్ జీతభత్యాలు పెంచాము . దానికి 80 శాతం వరకు పేమెంట్ చేయడం కూడా జరుగుతున్నది . వారు ఇచ్చిన అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రిగారి సమక్షంలో అంగీకరించిన ప్రకారం జరుగుతున్నది గానీ వేరేవిధంగా కాదు . ఇది వేరే ఏ ఇతర హాస్పిటల్లోను ఇవ్వడంలేదు . నిమ్స్‌లో మాత్రమే వారి అభ్యర్థన మేరకు ఇస్తున్నాము . వారికి ఇన్సెంటివ్స్ లేవని తెలియజేస్తున్నాను .

## <u>పాఠశాలలలో మౌలిక సదుపాయాలు</u>

ప్రశ్న నెం. 190 (2424)

శ్రీ పి. సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు):

గౌరవనీయులైన సెకండరీ విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను పరిమితిలో మరమ్మతు, పారిశుధ్య సదుపాయాల కోసం ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు పాఠశాలలకు విడుదల చేసిన నిధుల పరిమాణం ఎంత ;

ఆ) పాఠశాలలన్నింటికీ త్రాగునీటి సదుపాయాలను కల్పించడానికి ఏవైనా చర్యలు తీసుకుంటున్నారా;

ఇ) పాఠశాలలలోని మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశుభ్రంగా వుంచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

ఈ) పాఠశాలలలో శుభ్రపరచే పనులకోసం మునిసిపలు సిబ్బందిని ఉపయోగించడం జరుగుతున్నదా?

సెకండరీ విద్యా శాఖ మంత్రి (శ్రీ డి . మాణిక్య వరప్రసాద రావు).

అ) అవునండీ. రు .390 .50 లక్షలను విడుదల చేయడమయింది .

ఆ) అవునండీ.

ఇ) అవునండీ.

ఈ) లేదండీ.

శ్రీ పి. సుధాకర రెడ్డిః అధ్యక్షా, సమాధానం సంతృప్తికరంగా లేదు. నేను అడిగింది చర్యలు ఏమి తీసుకుంటున్నారు. అంటే, లేదంటే గ్రేటర్ హైదరాబాద్ మునిసిపాలిటీ పరిధిలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయి? వాటి మరమ్మతుకు ఎంత ఖర్చుచేశారు? మంచినీటి సదుపాయానికి ఎంత ఖర్చుచేశారు? మరుగుదొడ్లకు ఎంత ఖర్చుచేశారు? రెండవది పాఠశాలలన్నింటికీ త్రాగునీటి సదుపాయం కల్పిస్తామని గత సమావేశంలో మంత్రిగారు స్పష్టం చేశారు. వచ్చే ఆగష్టు నాటికి అన్ని పాఠశాలలకు మంచినీటి సౌర్యం కల్పిస్తామనే మాట ఇచ్చారు . ఎన్ని పాఠశాలలకు మంచినీటి సౌకర్యం కల్పించారు? పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉంచడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి అంటే అవునండీ అంటారు . చర్యలు ఏమిటో స్పష్టం చేయండి . మరొకసారి మిమ్మలను కోరుతున్నాను . గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌కు ప్రభుత్వపరంగా నిధులు లేవు . జడ్‌పి ద్వారా నిధులు లేవు . మండల పరిషత్ ద్వారా నిధులు లేవు . ఎవరు వీటిని పరిశుభ్రం చేయడానికి అవకాశం ఉంటుంది ? ప్రభుత్వ సిబ్బంది లేరు . మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి కంటింజెంట్ స్టాఫ్ లేరు . అక్కడ ఎంత దుర్వాసన ఉంటుందో ఎప్పుడయినా గమనించారా ? దానిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, ఏమిటిసార్ ఇది, ఎందుకు ఈ విధంగా సమాధానం ఇస్తారు ? ఇక ప్రశ్నలు సమాధానాలు ఎందుకు ?

శ్రీ డి . మాణిక్య వరప్రసాద రావు ః అధ్యక్షా, హైదరాబాదు నగరంలో 802 స్కూల్స్ ఉంటే, 621 స్కూల్స్‌కు డ్రింకింగ్‌వాటర్ ఇచ్చాము . ఇప్పటివరకు 12వ ఫైనాన్స్ కమీషన్ క్రింద రూ.308 .646 లక్షలు శాంక్షన్ కాగా రూ. 301 .706 లక్షలు స్పెండ్‌చేశాము . వివిధ ఇంజనీరింగ్ స్కీముల క్రింద శానిటేషన్ పనులు కంప్లీట్ చేశామని స్పష్టంగా తెలియజేస్తున్నాను . గౌరవ సభ్యులు అడిగినట్లుగా శానిటేషన్ మెయిన్‌టెనెన్స్ చాలా ఇబ్బందిగా ఉంది . అందువలన సువిధ అనే కార్యక్రమం ద్వారా సర్వశిక్షా అభియాన్‌లో టాయిలెట్స్ మెయిన్‌టెనెన్స్ చేపడితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు

వెళుతున్నది . ఆ విధంగా ఫండ్ సేకరించి ఈ కార్యక్రమం అమలుపరచడం జరుగుతుంది . గౌరవసభ్యులు చెప్పినట్లు చాలా ఆందోళన ఉంది . చాలా స్కూల్స్‌లో శానిటేషన్ ప్రక్రియ చాలా ఇబ్బంది ఉన్నట్లు ప్రభుత్వం గమనించింది . ఇప్పటికే చాలా ఖర్చుచేశాము . భవిష్యత్తులో మరింత వేగవంతంగా చేస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను .

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## ఫీవరు ఆసుపత్రి స్థాయిని పెంచుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 26 పై (190– ఎ)

శ్రీ పీర్ షబ్బీర్ అహ్మద్ (అసెంబ్లి) :

గౌరవనీయులైన వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) దోమలబెడద మూలంగా వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి వీలుగా ఫీవర్ ఆసుపత్రిని ఆనుకుని వున్న నాలా వద్ద గోడను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా ;

ఆ) అత్యవసర వార్డు చాలా చిన్నదిగా ఉండడమే కాకుండా, ప్రజల అవసరాలను తీర్చడానికి సరిపడినంత మంది డాక్టర్లు లేనివిషయం కూడా వాస్తవమేనా;

ఇ) ఫీవర్ ఆసుపత్రిలో సర్వీసులను అప్‌గ్రేడ్ చేసి, పడకల సంఖ్యను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా ;

ఈ) జంటనగరాలలో ఫీవర్ ఆసుపత్రి తరహాలో మరిన్ని ఆసుపత్రులను ఏర్పాటు చేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా;

ఉ) అయితే, వాటి వివరాలు ఏమిటి;

ఊ) ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి ?

వైద్యవిద్యా శాఖ మంత్రి (శ్రీ పి. సుదర్శన్ రెడ్డి):

అ) వర్షాకాలంలో ఆసుపత్రి ఆవరణలోకి నాలా నీరు రాకుండా నిరోధంచిడానికిగాను గోడను ఇదివరకే కట్టడం జరిగింది.

ఆ) అత్యవసర వార్డులో 10 పడకలు ఉన్నాయి . ప్రజల అవసరాలను తీర్చడానికి సరిపడినంత మంది డాక్టర్లు ఉన్నారు.

ఇ) లేదండీ.

ఈ) లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఊ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**جناب پیر شبیر احمد صاحب:** چیر مین صاحب ابھی منسٹر صاحب نے کہا دوار اور کمپونڈ وال اٹھا دئے لیکن وہاں جو کمپونڈ وال اٹھایا گیا ہے چھوٹا ہے اس کی وجہ سے مچھر، بد بو وہاں پر آتی ہے اس بات سے میں اچھی طرح واقف ہوں کیوں کے میں وہی کے علاقے میں رہتا ہوں۔

اور دوسری بات یہ ہے کہ امرجنسی واڈ کے تعلق سے جو منسٹر صاحب نے کہا دس بیڈ ہے کافی ہے جبکہ حیدرآباد اور سکندرآباد میں فیور ہاسپٹل میں ہی سب سے ذیادہ اچھا علاج ہوتا ہے، چاہے بخار کا ہو یا موشن کا ہو لیکن وہاں پر جو مریض آتیں ہے تو ان کو تکلیف کا سامنا کرنا پڑھتا ہے، ابھی جب بھولکپور کا جو حادثہ ہوا تھا اس وقت ایک ایک بیڈ پر دو دو آدمی کو لٹا دیا گیا اور کچھ لوگوں کو بیڈ نہ ہونے کی وجہ سے نیچے زمین پر لٹا دیا گیا تھا۔ حالانکہ بہترین علاج ہوا اور سب اچھے ہو کر واپس گئے وہاں سے۔ تو میری گزارش ہے کہ امرجنسی واڈ کی تعداد میں اوراضافہ کیا جائے کیوں کہ حیدرآباد میں کبھی بھی اس طرح کا حادثہ ہو سکتا ہے، اسی طرح ڈرینج اور پینے کا پانی مکس ہوتے رہتا ہے جس کی وجہ سے لوگ بیماری میں مبطلع ہوتے رہتے ہے اسلئے میری گزارش ہے کہ وہاں زیادہ سے زیادہ بیڈ لگایا جائے۔

اور تیسری بات یہ ہے کہ فیور ہاسپٹل میں اس طرح کے برانچس نہیں ہے، فیور ہاسپٹل اس وقت بنایا گیا تھا جب حیدرآباد کا رقبہ چھوٹا تھا۔ اب گریٹر حیدرآباد بن چکا ہے اور مریض تقریباً دس دس، بیس بیس کلو میٹر سے آتے ہے اس لئے میری گزارش ہے کہ فیور ہاسپٹل کے اور برانچس قائم کریگیں تو سہولت ہوگی۔

اور آخری بات یہ ہے کہ چیر مین صاحب ودھیا نگر پر جو چورستہ ہے وہاں پانچ پانچ، دس دس منٹ گاڑیوں کو رکنا پڑھتا ہے اور گیٹ مین چورستہ پر ہے تو میری گزارش ہے کہ وہ گیٹ کو دوسری طرف منتقل کرے، مریض جب آتا ہے تو دس دس منٹ ٹرافک میں اسے رکنا پڑھتا ہے۔ اور اس کے علاوہ جب گیٹ کے اندر داخل ہوتا ہے تو اس کے اندر اتنے آٹو، گاڑیاں رہتے ہے جس کی وجہ سے مریض کو ہاسپٹل میں لے جانے کے لئے بڑی تکلیف کا سامنا کرنا پڑھتا ہے۔

శ్రీ పి . సుదర్శన్ రెడ్డి : ఈ కాంపోండ్‌వాల్ రెండు సంవత్సరాల క్రిందటనే కట్టడం జరిగింది . ఇంకా ఏమన్నా ఇబ్బంది ఉంటే దానిని పరిశీలించి అవసరమైతే పెంచడానికి ప్రయత్నం చేస్తాము . సభ్యులు ఎమర్జెన్సీ వార్డు గురించి అడుగుతున్నారు . 10 బెడ్స్ ఉన్నాయి. రోగులు ఎక్కువమంది వస్తే , అవసరం ప్రకారం, సమయం ప్రకారం బెడ్స్ ఎక్కువ తీసుకుంటాము .

ఉ.11.30

అదే విధంగా గేటు గురించి అడిగారు. ఆ గేటును తప్పనిసరిగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**جناب پی۔سودرشن ریڈی:** فیور ہاسپٹل قدیم ہاسپٹل ہے اور یہ ۳۳۰ بیڈس پر مشتمل ہے۔ یہ ہاسپٹل کی تعمیر ۱۹۱۵ء میں ہوئی تھی، جس وقت پلیگ بیماری کی وبا پھیلی ہوئی تھی۔ دوبارہ ۱۹۲۳ء میں اس ہاسپٹل کا نام بدل کر اس میں ۳۳۰ بیڈس کا انتظام کیا گیا تھا۔ اس ہاسپٹل میں مختلف امراض کے علاج کی سہولت فراہم کی جاتی ہے، جیسے پلیگ کی بیماری کا علاج، کالیرا کی بیماری کا علاج، چکن گنیا کی بیماری کا علاج، اس جیسے مختلف امراض کے علاجوں کی سہولت وہاں پر موجود ہے۔

گزشتہ چند دن پہلے ہی ہمارے سی۔ایم صاحب اس ہاسپٹل کا معائنہ کئے اور وہاں پر لیاب کی ضرورت ہونے کا اظہار خیال کئے اور اس کو قائم کرنے کے لئے ۲ کروڑ ۱۰ لاکھ روپیہ دیئے، جس کا کنسٹرکشن ۷،۰۰،۰۱،۱۶ اسکیار فیٹ پر ہو رہا ہے اور جس میں مختلف سہولتیں ہونگی۔ اس ہاسپٹل میں ڈاکٹرس کی ٹریننگ کا نظم ہے چاہے ایم بی بی ایس ڈاکٹرس ہو، پی جی ڈاکٹرس ہو، یا آیورویدک ہو، تمام قسم کے ڈاکٹرس کی ٹریننگ کا انتظام یہاں پر ہوتا ہے۔ اگر آپ لوگوں کے سجیشنس کچھ ہے تو ضرور بتلائے ہم اس پر عمل کرنے کی کوشش کرینگیں۔

اور آپ کا ڈاکٹرس کے متعلق جو سوال تھا اس بارے میں صرف ڈاکٹرس، پروفیسرس اور سیول اسسٹنٹس کچھ کم ہے، مثلاً ہاسپٹل میں جملہ ڈاکٹرس کی اسٹرنتھ ۲۲۱ ہے تو ۲۰۰ فل وقت موجود ہے۔ یہ لیاب جو بنایا جارہا ہے اس میں سائنٹیفک ٹیسٹ کرنے کے واسطے اکوپمنٹ مگایا گیا ہے اور اس بات کی کوشش کی جارہی ہے کہ زیادہ سے زیادہ اکوپمنٹ اس لیاب میں موجود رہے۔ بیشتر اکوپمنٹ موجود ہے صرف ڈی فیز کی کمی ہے وہ بھی پروسسنگ میں ہے جلد سے جلد وہ آجائیگا۔

అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

<u>గుంటూరు పట్టణంలో త్రాగునీటి సమస్య</u>

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.24 ఐ (190-బి)

శ్రీ కెఎస్ లక్ష్మణ రావు (కృష్ణా, గుంటూరు), డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు) :

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) గుంటూరు పట్టణంలో తీవ్రమైన త్రాగునీటి ఎద్దడి వున్న విషయం వాస్తవమేనా;
(ఆ) అయితే, శాశ్వత ప్రాతిపదికపై నీటి ఎద్దడి సమస్యను తీర్చడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి):

(అ) లేదండి
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం పంపించేటపుడు కొత్త ప్రాదిపదిక మీద ప్రాజక్టులు తీసుకోవాలనే ఉద్దేశ్యం లేదు కాబట్టి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పడం జరిగింది. అయితే ఇప్పుడు వున్న పరిస్థితులను అధ్యయనం చేసిన తరువాత, దీనికి అదనపు నీటి వనరులను ఏర్పాటు చేయాలని గుంటూరు మునిసిపల్ కార్పొరేషను వారు ఒక ప్రణాళికను తయారు చేసారు. అది ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వానికి రావడం జరిగింది. దాని వివరాలన్నీ మా దగ్గర వున్నాయి, గౌరవ సభ్యులకు కావాలంటే పంపించడం జరుగుతుందని, తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : గుంటూరు నగరానికి సంబంధించి మంచి నీటి కొరత చాలా తీవ్రంగా వుంది. 8 లక్షల జనాభా దాటింది. గుంటూరు నగరానికి 105 ఎంఎల్‌డిల వాటర్ కావాలి, ప్రస్తుతం 75 ఎంఎల్‌డిల నీరు సరఫరా చేయబడుతున్నది. అది కూడా సరిగా పంపిణీ చేయబడడం లేదు. నిన్న బిందెలతో ప్రదర్శనలను చేయడం జరిగింది. నీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేమిటి, తాత్కాలిక పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేమిటి ?

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఎపి మునిసిపల్ డవలప్‌మెంట్ ప్రాజక్టు క్రింద, గుంటూరు మునిసిపల్ కార్పొరేషను నుంచి వాటర్ ఇంప్రూవ్‌మెంట్‌కు సంబంధించిన ప్రతిపాదన, బహుశ మంత్రి గారు చెప్పింది అదే అనుకుంటాను, ఏ స్థాయిలో వుంది, ఎప్పటికి ఆమోదం లభిస్తుంది, ఎప్పటిలోగా ప్రారంభిస్తారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడుగుతున్నాను. ఆ చర్యలు శాశ్వత ప్రాదిపదికగా వుంటాయని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ మహ్మద్ జానీ (డిప్యూటీ చైర్మెన్) : సర్, గుంటూరు టౌన్‌కు వాటర్ స్కేర్సిటీ బాగా వుంది. లక్ష్మణ రావు గారు చెప్పినట్లుగా నిన్న బిందెలతో ప్రదర్శన చేయడం జరిగింది. గుంటూరుకు 105 లక్షల గ్యాలన్ల నీరు కావాలి. అందులో కోటి గ్యాలన్ల నీరు తక్కళ్లపాడు ప్రాజక్టు నుంచి, కృష్ణా గోదావరి నుంచి వచ్చేది. ఆ స్కీమ్ చెడిపోయింది. గతంలో ఆ స్కీమ్‌కు రూ.35 కోట్లను ఖర్చు పెట్టారు. ఆ స్కీమ్ పూర్తిగా చెడిపోయింది. దాని వల్ల ఇబ్బంది పడుతున్నాము. లేకపోతే ఆల్టర్‌నేటివ్‌గా సిల్ట్ తీసుకోవాలి. గుంటూరు ఛానల్ ద్వారా ఇరిగేషన్‌కు వాటర్ వెళుతుంది. పర్మనెంట్ సోర్సెస్ ద్వారా మంచినీటిని గుంటూరు పట్టణానికి అందించి, సమస్యను పరిష్కరించేందుకు 4 వేస్ వున్నాయి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, గుంటూరు నగరానికి 3 స్కీమ్స్ ద్వారా త్రాగునీటి సరఫరా జరుగుతోంది. కొమ్మనూరు కెనాల్ టు సంగం జాగర్లమూడి వరకూ ఒకటి, గుంటూరు ఛానెల్ తక్కళ్లపాడు కృష్ణా రివర్ నుంచి ఒకటి, ఇన్‌ఫిల్టరేషన్ రివర్ ఎట్ వెంగళాయపాలెం ఒకటి, ఈ 3 స్కీమ్స్

ద్వారా గుంటూరు పట్టణానికి నీరు అందిస్తున్నాము. తక్కెళ్లపాడు దగ్గర 45 ఎంఎల్‌డి స్కీమ్స్ రెండు వున్నాయి. గతంలో పైపులైన్ల ద్వారా వచ్చే నీటితో 45 ఎంఎల్‌డిలు ఇన్‌ఫిల్టరేషన్ ప్లాంటు ఒకటే అక్కడ పని చేయడం జరుగుతోంది.

రెండోది, దానికి సరిపడా నీరు లేదు కాబట్టి ఈ స్కీమ్ సరిగా పని చేయడం లేదు. దానికి సంబంధించి 45 ఎంఎల్‌డిలతో రెండో ప్లాంటు కూడా స్టార్ట్ చేయడానికి అవసరమైన పనులు ప్రారంభించాము. ఈ పనులు అన్నీ జరుగుతున్నాయి, పైపు లైన్ వేయడం జరుగుతుంది, పైపు లైను వేయడంలో కొంత భూసేకరణకు జాప్యం జరిగింది. అక్టోబరు మాసం చివరి నాటికి ఈ పైపులైన్ నిర్మాణం పూర్తి చేసి 45 ఎంఎల్‌డిలు స్కీమ్‌ను కూడా ప్రారంభించడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంది. మా అధికారులు ఆ విధంగా పనిచేస్తున్నారు.

డ్రింకింగ్ వాటర్ షార్టేజ్ వస్తోంది కాబట్టి దీనికి అవసరమైన అన్‌సెర్వ్డ్ ఏరియాలలో జనవరి నుంచి ఇప్పటి వరకూ దాదాపు రూ.10.5 లక్షలు ఖర్చు పెట్టి ఎపిసి గ్రాంట్లు నుంచి విడుదల చేసి, టాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాము. అట్లాగే గుంటూరు నగరంలో 1575 బోరు బావులు వుంటే, అందులో 1400 బోరు బావులు పనిచేస్తున్నాయి. పని చేయని వాటిని రిపేరు చేయించి వాడకంలోకి తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం కొంత నీటి ఎద్దడిని తగ్గించే ప్రయత్నమైతే చేసాము. 45 ఎంఎల్‌డిల రెండవ ప్లాంట్ ప్రారంభమైతే పూర్తి స్థాయిలో ఇప్పుడు వున్న 74.45 ఎంఎల్‌డిల నీరు 100 ఎల్‌పిసిడి చొప్పున గుంటూరు నగరానికి నీటి సరఫరా చేసినందువల్ల ఆ సమస్యను కొంత వరకు పరిష్కరించవచ్చునని ఈవాల్టికి మాకున్న సమాచారం .

గౌరవ సభ్యులు లాంగ్ టెరమ్ మెజర్స్ ఏమిటి, శాశ్వత పరిష్కారం ఏమిటని అడుగుతున్నారు. 2026 సంవత్సరం నాటికి వున్న జనాభాకు 120 ఎంఎల్‌డి నీరు కేవలం త్రాగడానికి మాత్రమే కావాలని వుంది. దీని కోసం ఒక ప్రాజక్టు రిపోర్టును తయారు చేయడం జరిగింది. "Renovation and modernization of existing system, increase of the storage capacity, provision made to pump 45 MLD additional water from Mangalagiri to Takkellapadu during the canal closure period under Andhra Pradesh Municipal Development Project."

ఉ. 11.40

ఆ విధంగా ఈ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారయింది. ప్రాజెక్ట్ కాస్ట్ ఇస్తున్నాము. రూ.144.73 కోట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ క్రింద వరల్డ్‌బ్యాంక్‌కి ప్రపోజ్ చేయడానికి ఈ ప్రాజెక్ట్ తయారుచేయడం జరిగింది. దీనికి సంబంధించి ప్రాజెక్ట్ రిపోర్ట్స్ రాష్ట్రంలోని 13 మున్సిపాలిటీస్‌కి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయి. ఈ 13 మున్సిపాలిటిలకు సంబంధించిన దీని మీద గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జిఓఆర్‌టి నెం॥ 1222 ఎంఏ.,తేది॥ 27.8.2009న ఉత్తర్వును విడుదల చేశాము. గుంటూరు నగరానికి సంబంధించిన ఈ ప్రాజెక్ట్ కూడా అందులో చేర్చడం జరిగింది. ఈ రోజు ఉత్తర్వు విడుదల చేసి ప్రభుత్వం నుండి మంజూరు చేశాము. ఏపిఎండి., ప్రాజెక్ట్ క్రింద వరల్డ్‌బ్యాంక్‌కి పంపిస్తున్నాము. వరల్డ్‌బ్యాంక్ అప్రూవల్ తీసుకున్న తరువాత టెండర్స్ కార్యక్రమం అయిన తరువాత ఒకటిన్నర సంవత్సరంలోపు పూర్తి చేయాలనేది నిర్ణయం. 2006 జనాభాని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్ట్ తయారు చేస్తున్నాము. భవిష్యత్తులో రూ.144.73 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను తయారుచేయడానికి ఆమోదిస్తుంది.

MR. CHAIRMAN: The Paper to be laid on the Table is deemed to have been laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచిన పత్రము

1. A copy of the Annual Report of the Andhra Pradesh Information Commission for the year 2008, as required under Section 25(4) of the Right to Information Act, 2005.

సమితి నివేదికల సమర్పణ

**i) నైతిక విలువల సమితి (2007-2009)**

SRI PALADUGU VENKATA RAO (ASSEMBLY) (CHAIRMAN OF THE COMMITTEE): Chairman Sir, I beg to Present:

"The First Report of the Committee on Ethics (2007-2009)".

**i) ప్రభుత్వ హామీల సమితి (2007-2009)**

SRI S. INDRASAIN REDDY (ASSEMBLY) (DEPUTIZING THE CHAIRMAN OF THE COMMITTEE ON GOVERNMENT ASSURANCES): Chairman Sir, on behalf of Chairman of the committee on Government Assurences, I beg to present :

"The First Report of the Committee on Government Assurances (2207-2009). "

MR. CHAIRMAN: Reports presented.

With this, all the Committees viz., Committee on Government Assurances, Committee on Ethics, Committee on Papers Laid, Committee of Privileges and Committee on Petitions have presented their reports to the House. All the Committees have discharged their duty to the satisfaction of the Members of the House.

SRI K. ROSAIAH: Chairman Sir, through you, I congratulate all the Members for their prompt action.

1997-98, 1998-99, 1999-2000, 2000-01, 20001-02, 2002-03, 2003-04 సంవత్సరాల అధిక వ్యయపు వివరణ పత్ర సమర్పణ:

SRI K. ROSAIAH: Chairman Sir, I beg to present:

"The Statement of Excess Expenditure for the years 1997-98, 1998-99, 1999-2000, 2000-01, 2001-02, 2002-03 and 2003-04"

MR CHAIRMAN: Statement presented.

After the tea break, I will take up the reply by the Government for the Item No.1 viz., Short Discussion on duties and responsibilities of Members of Legislative Council including Privileges, Protocol and Facilities.

Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.45 a.m., for fifteen minutes)

మ. 12.10

(After tea break the House reassembled at 12.15 P.M with The Hon'ble Chairman in the Chair)

MR. CHAIRMAN : Now, Special Mention.

ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అవినీతి ఆరోపణలను ఆధారంగా చేసుకొని ఏసీబీ దాడులు చేసినటువంటి అధికారుల మీద చర్యలు తీసుకోకపోగా ప్రమోషన్లు ఇస్తున్నటుంటి పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో ఉంది. ఉదాహరణకు, శ్రీ షఫ్దర్ అహ్మద్, రాష్ట్ర బాయిలర్ సంచాలకుల మీద వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగా 04.07.2007 ఏసీబీ దాడులు చేసి కస్టడీలోకి తీసుకొంది. 17.07.2007న ప్రభుత్వం అతనిని సస్పెండ్ చేసింది. 17.04.2008 వ సంవత్సరంలో వారిని మరల అదే స్థానంలో ప్రభుత్వం నియమించింది. ఏసీబీ రిపోర్ట్ జీఏడీలో పెండింగ్‌లో ఉంది. ఇంతవరకు ఏ చర్య తీసుకోకపోవడం వల్ల ఆయన అదే స్థానంలో ఉండడం వల్ల ఇంకా అనేక అవినీతి పనులు చేస్తున్నారు. ఆత్మాభిమానం గల అధికారులెవ్వరూ అక్కడ పని చేయనటువంటి పరిస్థితి ఉంది కాబట్టి ఈ విషయంలో సాధ్యమైనంత త్వరలో చర్యతీసుకోమని మీ ద్వారా కార్మిక శాఖ మంత్రి గారికి ఒక లెటర్‌ను పంపిస్తున్నాను.

MR. CHAIRMAN : Now, on the Short discussion.

సభా కార్యక్రమము

విశేషాధికారాలు, శిష్టాచార నియమావళి, సౌకర్యాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, భాధ్యతలపై లఘు చర్చకు ముఖ్యమంత్రి సమాధానం గురించి

శ్రీ డి. శ్రీధర్ బాబు (ఉన్నత విద్యా శాఖామంత్రి) : అధ్యక్షా, బీహెచ్ఇఎల్-ఎన్టీపిసీ కన్సార్టియంతో ప్రెస్టిజియస్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసే విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియచేసే కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీలో ఒక స్టేట్‌మెంట్ ఇస్తున్న విషయాన్ని అధ్యక్షుల వారికి, గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. శాసన మండలి సభ్యుల డ్యూటీస్, రెస్పాన్సిబిలిటీస్, ప్రివిలేజెస్ మీద అనేకమంది గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అంశాల మీద delegation on allocation of subjects నాపై ఉంది కనుక ముఖ్యమంత్రి గారు ఇక్కడకు వచ్చే లోపు నేను మాట్లాడతాను. నేను మాట్లాడే లోపునే ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడకు వచ్చే అవకాశం ఉంది కాబట్టి అధ్యక్షుల వారు అనుమతిస్తే మాట్లాడతాను.

MR.CHAIRMAN: Yes.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, సభ్యుల ప్రివిలేజస్ మీద మాట్లాడటానికి మేము కూడా పేర్లు ఇచ్చాం.

మిస్టర్ ఛైర్మన్ : యస్ అన్న తరువాత ఇంకా ఏమిటి? సభ్యులు చాలా మంది మాట్లాడారు. ఇంకా ప్రివిలేజస్ గురించి ఏమి మాట్లాడతారు. ఇప్పుడు అందరూ మాట్లాడితే, వచ్చే సెషన్‌లో ముఖ్యమంత్రి గారు రిప్లయి ఇస్తారు. (రోశయ్య గారిని ఉద్దేశించి), సభ్యుల మాట ప్రకారమే పోదాం సార్ . వచ్చే సెషన్‌లో సమాధానం ఇవ్వవచ్చు.

(నవ్వులు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు నేను ఇక్కడకు వచ్చేటప్పుడు నాకు చెప్పిన మాట ఏమిటంటే, ఈ రోజు శాసన మండలిలో సభ్యుల ప్రివిలేజస్ మీద రిప్లయి ఇవ్వాలి కాబట్టి short discussion on duties and responsibilities of the Members of the Legislative Council including privileges, protocol and facilities ఇంకా దీని మీద శాసన మండలిలో చర్చ కొనసాగుతుంది కాబట్టి మొదలు పెట్టిన తరువాత కబురు పెడితే వస్తానని తెలియచేయడం జరిగింది. అయితే, నేను ఇక్కడకు వచ్చి కూర్చొన్న తరువాత నాకు అందిన సమాచారం ఏమిటంటే, తిరుపతి సమీపంలో ఏర్పాటుచేయబోయే ఒక ప్రెస్టిజియస్ ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో స్టేట్‌మెంట్ చేసిన తరువాత వస్తారని తెలిసింది. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నప్పుడు డ్యూటీస్, రెస్పాన్సిబిలిటీస్ మీద గౌరవ సభ్యులు మాట్లాడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పటికే చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఇంకా ఎవరైనా ఒకరిద్దరు సభ్యులు మిగిలివుంటే వారికి కూడా ఒక ఐదు నిమిషాలు మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు సమాధానం ఇస్తారు. అప్పటి వరకు ఈరోజు షార్ట్ డిస్కషన్‌లో రెండవ ముఖ్య అంశం ఆరోగ్యశ్రీ అమలు గురించి స్వల్ప కాల వ్యవధి చర్చ చేపడితే ఉన్న సబ్జెక్టులలో కొంత కవర్ అవుతుంది. అంతేగాక, ఆరోగ్యశ్రీ ప్రజలందరికి సంబంధించింది కాబట్టి బాగుంటుందేమో ఆలోచించమని కోరుతున్నాను.

మ.12.20

మిస్టర్ ఛైర్మన్ : ఆరోగ్యశ్రీ గురించి చర్చిద్దాము.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : సార్, ముందు ఓపెన్‌కాస్ట్ మీద చర్చిద్దాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : చిన్న సబ్‌మిషన్‌సార్. మనం మెంబర్ల ప్రివిలేజెస్ మీద డిస్కషన్‌ను టేకప్ చేసినతరువాత ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారు రెండు సార్లు వచ్చారు. దానిమీద రిప్లై ఇచ్చినా ఫరవాలేదు లేదా లీడర్ ఆఫ్ ది హౌస్ చెప్పినా ఫరవాలేదు. ముందు సీఎం గారు వస్తారని చెప్పారు. ఇప్పుడు ఈ విధంగా మాట్లాడడాన్ని బట్టి చూస్తే సిఎంగారు నిజంగా రావడం లేదని, లేదా వస్తారని ఏదో ఒక మాట చెప్పాలి గానీ అనవసరంగా రాంగ్ ఇన్ఫర్మేషన్ స్ప్రెడ్ అవడానికి దోహదపడుతున్నది. ముఖ్యమంత్రిగారు రాగలిగితే we will respect him Sir. ఆయన వచ్చి సమాధానమివ్వడం న్యాయంగా ఉంటుంది. Because, everybody is involved. వారు స్వయంగా సమాధానమిస్తే it will be having its own prestige. ఒకవేళ పవర్స్ డెలిగేట్ చేసినా వినలేదనే నెపం మా మీద వద్దు. శ్రీధర్‌బాబుగారు చెప్పినా మేము వింటాము. గవర్నమెంట్ ఏం చెప్పినా వినడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ప్రజలకు అదే మెసేజ్ వెడుతుంది. మేముకూడా మా మెసేజ్‌ను చెబుతాము. ఏదేమైనా లీడర్ ఆఫ్ ది హౌస్ ప్రపోజ్ చేసినదానిని మేము అంగీకరిస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : ఆరోగ్యశ్రీపై మాట్లాడండి.

లఘుచర్చ

అనుసూచిత ప్రదేశాలలోని గిరిజనులకు ఆరోగ్యశ్రీ, వైద్య సౌకర్యాల గురించి

(అనుబంధం)

శ్రీ పితాని సత్యనారాయణ : ఈ రాష్ట్రంలోని పేదప్రజలకు మొట్టమొదటగా ప్రభుత్వ ఆస్పత్రిలోనేకాక కార్పోరేట్ హాస్పిటల్స్ ద్వారా అందించాలని డా. వై. యస్. రాజశేఖరరెడ్డిగారి ఆలోచన ద్వారా పుట్టినటువంటి పథకం ఆరోగ్యశ్రీ. 2004లో ముఖ్యమంత్రి అయిన తరువాత డా. వై.యస్. రాజశేఖరరెడ్డిగారు అనేకసార్లు ముఖ్యమంత్రి సహాయనిధినుండి కోట్లాది రూపాయలను ఖర్చు చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధినుండి కొంత సహాయం అందినప్పటికీ మిగతా సొమ్మును కట్టలేక ప్రజలు ఇబ్బంది పడుతూండడం చూసి చలించిపోయి ముఖ్యమంత్రిగారు ఆరోగ్యశ్రీ అనే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు. 2007 ఏప్రియల్ 1 వ తారీఖున ఆరోగ్యశ్రీ ట్రస్టును పెట్టి ఇన్సూరెన్స్ పథకం ద్వారా శ్రీకాకుళం , అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలలో పైలట్ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. ఆ కార్యక్రమం దినదినాభివృద్ధి చెందినప్పటికీ , ఇన్సూరెన్స్ పథకం క్రింద అన్ని రకాల వ్యాధులు కవర్ అవడం లేదని, ఇంకా పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నదని 17, జులై, 2008న ఆరోగ్యశ్రీ –2 అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. దీని ద్వారా మొత్తం 942 రకాల ప్రొసీజర్లుగా సర్జరీగానీ, ట్రీట్‌మెంట్‌లు గానీ, రాష్ట్రంమొత్తంమీద 343 ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ ద్వారా ఇటువంటి సేవలను అందించడం జరిగింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారందరికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యాన్ని పెట్టుకొని ప్రతి కుటుంబంలోని వారికి రెండు లక్షల రూపాయలు ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సహాయం అందించాలని మరియు రివాల్వింగ్ ఫండ్ ద్వారా యాభైవేల రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. మూగ, చెవుడు ఉన్న పిల్లలకు 12 సంవత్సరాలు వచ్చేవరకు మాటలు వచ్చే విధంగా ఒక కార్యక్రమాన్ని ప్రభుత్వం పెట్టి సంవత్సరానికి రూ.75కోట్లు ఖర్చుపెడుతున్నది. ఈ కార్యక్రమాలు జరిగేటప్పుడు ఎక్కడా ఎటువంటి పొరపాటు జరగకూడదని, ఐటి టెక్నాలజీని ఉపయోగించుకొని ఆస్పత్రిలో జాయిన్ అయిన తరువాత ఆ వ్యక్తి యొక్క సంబంధించిన బెడ్‌ను ఫోటోని తీసి ప్రి ఆథరైజేషన్ కార్యక్రమం ద్వారా ట్రాన్స్‌పరెంట్ విధానాన్ని అమలు పరుస్తున్నది. ఈ విధంగా ఈ ప్రోగ్రాములో ఎటువంటి మాల్‌ప్రాక్టీసెస్‌కు అవకాశం లేకుండా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నదనే విషయంలో ఎటువంటి సందేహం లేదు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, అసలు చర్చ జరగకుండా మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు.

శ్రీ పితాని సత్యనారాయణ : చర్చ జరగకపోయినా బేసిక్‌గా కొంత ఇన్ఫర్మేషన్ చెప్పవలసిన అవసరం నాకున్నది. ఒక పది పదిహేను నిముషాలలో ముగిస్తాను.

(అనుబంధము)

(గౌరవ సభ్యులు శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి వైపునుండి అంతరాయం)

MR. CHAIRMAN : Mr.Subba Reddy, I have allowed.

శ్రీ పితాని సత్యనారాయణ : ప్రి ఆథరైజేషన్ కార్యక్రమంలో మొట్టమొదటగా పేషెంట్ వచ్చినప్పుడు హాస్పిటల్‌కు వెళ్లవచ్చు. తెల్లకార్డు ఉన్నప్పుడు డైరెక్ట్‌గా కార్పొరేట్ హాస్పిటల్‌కు వెళ్లవచ్చు. ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్లవచ్చు. మేము క్యాంపులు ఏర్పాటుచేసినప్పుడు స్క్రీనింగ్ చేసినప్పుడు ఏ ఆసుపత్రికి వెళ్లాలో చెప్పడం జరుగుతుంది. ఆ ప్రకారం బిపిఎల్ కార్డుహోల్డర్లు ఆయా ఆసుపత్రులకు వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకోవడం జరుగుతుంది.

మ.12.30

పిహెచ్‌సి సెంటర్‌కి వెళ్ళి ఆరోగ్య మిత్ర ద్వారా ఏ ఆసుపత్రికి వెళ్ళాలో కోరుకుని, ఆ ఆసుపత్రులలో పడకలు ఉన్నాయో, లేవో తెలుసుకోవడం కోసం మరియు ఆ ఆసుపత్రులలో ఆపరేషన్ థియేటర్ వసతులు ఉన్నాయో, లేవో తెలుసుకుని ఆప్షన్ తీసుకునే వెసులు బాటు కూడా ఉంటుంది. ప్రతి ఆసుపత్రిలోనూ సుమారు రోజుకి ఎనిమిది వేల మంది పేషెంట్లు స్క్రీన్ చేయబడుతున్నారు. ఈ రాష్ట్రంలో యావరేజ్‌గా ఔట్ పేషెంట్లు 2,500 మందికి ట్రీట్ మెంట్ చేయడం జరుగుతోంది. ఆరోగ్యశ్రీ ద్వారా సుమారు రోజుకి 1,100 ఆపరేషన్లు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రతి రోజూ సుమారు మూడు కోట్ల యాభై లక్షల రూపాయలతో ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల ద్వారా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది. వీటిల్లో పోస్ట్ ఆపరేషన్ రిపోర్టు వచ్చిన 10 రోజుల తరువాత పేషెంట్ యొక్క వివరాలు అందచేసిన పిదప ప్రభుత్వ ఆసుపత్రికి గానీ, ప్రయివేటు ఆసుపత్రికి గానీ అమౌంట్ చెల్లించబడుతుంది. ఈనాడు ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత వేగవంతం చేయాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు డయాలసిస్ యూనిట్లను కూడా ఏర్పాటు చెయ్యాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇంకా వసతులు పెంచే విధంగా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇందుకోసం వైద్య విద్యకు సంబంధించిన సంస్థలు ఉన్న ప్రాంతాలలో రూ.5కోట్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రింద ఖర్చు పెట్టి, 111 డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చెయ్యాలని, ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 2వ తారీఖున అమలు చెయ్యాలని ఆలోచిస్తున్నాము. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌కి కానీ, మెడికల్ హాస్పిటల్స్‌కి కానీ రూ.5కోట్లు ఆరోగ్యశ్రీ ద్వారా అందించగలుగుతున్నాము. సుమారు 942 రకాల వ్యాధులు ఆరోగ్యశ్రీ ద్వారా కవర్ అవుతున్నాయి. ముఖ్యమంత్రిగారి అనుమతితో ప్రజలకు మరింత చేరువలోకి ఆరోగ్యశ్రీ ద్వారా అదనంగా మరికొన్ని సేవలు అందించేలా తగు చర్యలు చేపడుతున్నాము. ఈ కార్యక్రమాలలో షెడ్యూల్డ్ కులాల ఏరియాలలో కొన్ని పరిశీలించడం జరిగింది. వాటిల్లో వెస్ట్ గోదావరికి సంబంధించిన కోట రామచంద్రాపురం గ్రామంలో జూన్ నెల 14వ తారీఖున పర్యటించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ట్రైబల్ ఏరియాలను ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఈస్ట్ గోదావరి జిల్లాలో రంపచోడవరంలో జూలై 5వ తారీఖున, విశాఖపట్టణం పాడేరులో జూలై 12వ తారీఖున, ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరులో జూలై 19వ తారీఖున పర్యటించడం జరిగింది. 2008 జనవరి నుంచి డిసెంబరు వరకూ గిరిజన ప్రాంతాలలో సుమారుగా 1,56,926మందికి వైద్య సహాయం అందించడం జరిగింది. యావరేజ్‌గా 9.91 శాతం మేర ఆరోగ్యశ్రీ ద్వారా ఖర్చు చేయడం జరిగింది. 2009 జనవరి నుంచి జూలై నెల వరకు ట్రైబల్ ఏరియాలలోని 91,387మంది ప్రజలకు సేవలు అందించాము. ప్రత్యేకంగా ఆశా వర్కర్ల ద్వారా ఈ కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నాం. ఇందులో సుమారుగా 70,700 మంది ఆశావర్కర్లు ఉంటే, ప్రత్యేకంగా ట్రైబల్ ఏరియాలో సుమారుగా 8,500 మంది ఆశా వర్కర్లు ఈ కార్యక్రమాలలో పనిచేస్తున్నారు. MPH-2 అనే కార్యక్రమం రాష్ట్రంలో సుమారు 9,505 మంది ఉంటే, వీరిలో ప్రత్యేకించి కొంతమంది ద్వారా గిరిజన ప్రాంతాలలో వైద్య సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నాం. ట్రైబల్ ఏరియాలలో మలేరియా డిసీజ్ లు అధికంగా వ్యాపించకుండా ఆ ప్రాంతాల కలెక్టర్లతో ముందుగానే సంప్రదించి, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా తగు చర్యలు చేపడుతున్నాం.

108అంబులెన్స్ సేవలకు సంబంధించి ఈరాష్ట్రంలో 752 అంబులెన్స్ వెహికల్స్ రన్ చేయడం జరుగుతోంది. అత్యవసర సేవలకోసం ప్రత్యేకంగా ఈ రాష్ట్రంలో పబ్లిక్, ప్రయివేట్ పార్ట్‌నర్‌షిప్ యొక్క అనుసంధానంతో ఆనాడు సత్యం కంపెనీతో చేస్తే, ఈనాడు జీవికె వారి సౌజన్యంతో రాష్ట్ర ప్రజల సౌలభ్యం కోసం సేవలు అందించడం జరుగుతోంది. 752 వెహికల్స్ ద్వారా రాష్ట్రంలో అత్యవసర సేవలను ఉపయోగిస్తుంటే వీటిలో గర్భిణీ స్త్రీల కోసం, ప్రసవంలో కానీ, లేదా మరేదైనా ప్రమాద తీవ్ర స్థాయిని బట్టి లేక వేరే రకమైన అర్జెన్సీని బట్టి 108అంబులెన్స్ సేవలు ప్రత్యేకంగా ఈరాష్ట్రంలో పేదవారి దగ్గర నుంచి మధ్యతరగతి ధనికుల వరకు, సేవలు అందించగలుగుతున్నాం. ఈ రాష్ట్ర ప్రజలే కాకుండా, మరే రాష్ట్రం నుండైనా మన రాష్ట్రంలోనికి వచ్చినప్పుడు, ఇతర దేశాల నుంచి మన రాష్ట్రానికి వచ్చిన వారికి కూడా 108అంబులెన్స్ అత్యవసర సేవలు సహాయం చేస్తూ క్రియాశీలక పాత్ర పోషిస్తూ తగు సేవలు అందిస్తున్నాయి. మన రాష్ట్రంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన ఎమర్జెన్సీ సేవలలో మొట్టమొదటగా 108అంబులెన్స్ సేవా కార్యక్రమాల ద్వారా తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారికే దక్కుతుంది. ఆరోగ్యశ్రీకి సంబంధించిన వ్యయంలో 95 శాతం ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. ప్రభుత్వ, ప్రయివేట్ పార్ట్‌నర్‌షిప్ యాజమాన్యంలో 5 శాతం మాత్రమే వారు ఖర్చు చేస్తున్నప్పటికీ ఈ పథకం ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. ట్రైబల్ ఏరియాలో 108 అంబులెన్స్ సేవలకు సంబంధించిన వెహికల్స్ 58 ఏర్పాటు చేయడం జరిగింది. ఆదిలాబాద్‌లో- 14, ఈస్ట్ గోదావరిలో- 4, ఖమ్మంలో- 11, మెహబూబ్ నగర్‌లో- 2, శ్రీకాకుళంలో- 3, విశాఖపట్టణంలో- 10, విజయనగరంలో-4, వరంగల్ - 9, వెస్ట్ గోదావరి - 1, చొప్పున 108 అంబులెన్స్ వెహికల్స్ రన్ చేయడం జరుగుతోంది. యావరేజ్‌గా ఇవన్నీ కూడా సేవలలో భాగంగానే ట్రైబల్ ఏరియా పాపులేషన్‌లో 9.57 శాతాన్ని 108 అంబులెన్స్ సేవలు అందిస్తున్నాయి.

104 అంబులెన్స్ సేవల గురించి ప్రధానంగా ఇందులో ప్రజలు దీర్ఘకాలంగా జబ్బులు పడకుండా ప్రివెంటివ్ ఆలోచనతో జబ్బులు రాకుండా, మూలన పడకుండా ఉండడం కోసం ఫిక్స్‌డ్ డే సర్వీసు సేవలు అందించడం జరుగుతోంది. అనగా టెలిఫోన్‌లో 104 అని ప్రెస్ చేసి అనారోగ్యంగా ఉందని చెపితే, టెలిఫోన్ ద్వారా సేవలు అందించే కార్యక్రమం. 104 వెహికల్ ఫిక్స్‌డే కాలంలో ప్రతి 1500 పాపులేషన్ ఉండే గ్రామాలలో సేవలు అందిచేవిధంగా అక్కడి ప్రజలకు బి.పి. చెక్ చేయడం, షుగర్ వ్యాధులు మొదలైన పరీక్షలు చేసి, వారికి నెలకు సరిపడా మందులు ఇచ్చే కార్యక్రమం ఫిక్స్‌డ్ డే సర్వీసెస్‌లో జరుగుతున్న కార్యక్రమం.

మ.12.40

ఈ రకంగా ప్రివెంటివ్ పరీక్షలు నిర్వహించి, నెల రోజులకు సరిపడ మందుల్ని ఫిక్స్‌డ్ డే కార్యక్రమంలో ఇవ్వడం జరుగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉత్తమ ఆరోగ్య సేవల్ని అందించాలని, వాటిని మరింత విస్తృ తపరచాలని వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ఒక బృహత్తర కార్యక్రమంతో, ఆలోచనతో ముందుకు వెళుతున్నారు. అదే విధంగా 104 సర్వీసుల ద్వారా క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించే విధంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తృత పరచడం జరుగుతోంది.....

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : ఏజెన్సీ ఏరియాల్లో అందిస్తున్న సేవల గురించి చెప్పండి.

శ్రీ పితాని సత్యనారాయణ : ఏజెన్సీ ఏరియాల గురించి నేను ఇంతకు ముందే చెప్పాను. ఏజెన్సీ ఏరియాల్లో కూడా 104,108 సర్వీసుల్ని అందిస్తున్నాము రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద. ఈ రాష్ట్రంలో మొత్తం 104

సర్వీసులకు చెందిన వాహనాలు మొత్తం 475 తిరుగుతుంటే, ట్రైబల్ ఏరియాలో 41 వెహికల్స్ తిరుగుతున్నాయి. వరంగల్ జిల్లాలో 5, మహబూబ్‌నగర్ జిల్లాలో 3, విశాఖ జిల్లాలో 6, శ్రీకాకుళం జిల్లాలో 4, విజయనగరం జిల్లాలో 4, తూర్పు గోదావరి జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 2, ఖమ్మం జిల్లాలో 11, ఆదిలాబాద్ జిల్లాలో 3 వెహికల్స్ తిరుగుతున్నాయి. ట్రైబల్ ఏరియా చూసినట్లయితే, యావరేజ్‌గా 22 శాతం విజిట్స్ చేస్తున్నాయి. మొత్తం, 1,90,825 మంది ఈ పథకం కింద చికిత్స పొందితే, అందులో, 42,655 మంది విషయంలో తిరిగి చికిత్స అందించడం జరిగింది. ఆ రకంగా మొత్తం 65,105 మంది ట్రైబల్ ఏరియాలో 104 సేవల ద్వారా వైద్యం పొందారు. అదే కాకుండా, 104 సేవలు ద్వారా ప్రత్యేకంగా ప్రతి నెలా, ప్రతి గ్రామంలో దాదాపు వేయి నుండి పదిహేను వందల మంది దాకా వైద్యం పొందుతున్నారు. అదే కాకుండా, ఈ రాష్ట్రంలో చూసినట్లయితే, ముఖ్యమైన జబ్బులకు సంబంధించి, అంకాలజీ విభాగంలో 19.73 శాతం ఎక్స్‌పెండేచర్ అవుతున్నది. కార్డియాక్‌లో 18.80 శాతం ఖర్చు అవుతున్నది. ఆర్థో విభాగంలో 11.58 శాతం ఖర్చు అవుతున్నది. న్యూరాలజీ విభాగంలో 11.24 శాతం ఖర్చు అవుతున్నది. యావరేజ్‌గా చూసినట్లయితే ఈ నాలుగు జబ్బుల మీద ఈ రాష్ట్రంలో 61.35 శాతం ఖర్చు అవుతోంది. అంటే దీని ద్వారా మొత్తం ఆలోచన చేసినట్లయితే, ఈనాటి వరకు 3,58,744 మంది పేషెంట్లు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సహాయం పొందడం జరిగింది. అయితే 104 సేవల కింద ఈ నాలుగు ప్రధాన జబ్బులకు కూడా ప్రివెంటివ్ మెడిసన్ అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అంటే జబ్బు ముదిరిపోయి, సర్జరీ కన్నా ముందే ట్రీట్‌మెంట్ ఇవ్వాలని చెప్పి, 104 సేవల్ని మరింత విస్తృతపరచాలని ఈనాడు ప్రభుత్వం ఆలోచిస్తోంది.

శ్రీ పోట్ల నాగేశ్వరర రావు : అధ్యక్షా, ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని అప్రిసియేట్ చేయవలసిన అవసరం అయితే ఉంది. అయితే, అనాదిగా వస్తున్నటువంటి వ్యవస్థల్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పిహెచ్‌సిల వ్యవస్థ ఉంది. దానికి కొన్ని గైడ్‌లైన్స్ కూడా ఉన్నాయి. ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు పెట్టే దాంట్లో 55 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే ఖర్చు పెట్టాలనే నిబంధన ప్రభుత్వం దగ్గర ఉంది. ఈవేళ 2008-09 సంవత్సరంలో ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం రూ. 2700 కోట్లు ఖర్చు పెడితే, అందులో వేయి కోట్ల రూ.లు కార్పొరేట్ సంస్థలకు ఆరోగ్యశ్రీ పథకం కింద ఇవ్వవలసి వచ్చింది. ఒక ఉదాహరణ చెపుతాను. అనంతపురం జిల్లాలో 73 పిహెచ్‌సిలు ఉంటే, వీటి నిర్వహణకు ప్రభుత్వం రూ. ఒకటిన్నర కోట్ల రూ.లు ఖర్చు పెట్టింది. అయితే ఆరోగ్యశ్రీ విషయానికి వచ్చేసరికి రూ.16 కోట్లు ఖర్చు పెట్టింది ఆ జిల్లాలో. అంటే దీని అర్థం, క్రమంగా పిహెచ్‌సిలు బలహీనమైపోతున్నాయని బోధ పడుతున్నది. ఈ పిహెచ్‌సిల్లో ......

(ఆరోగ్యశ్రీకి పిహెచ్‌సిలకు సంబంధం ఏమిటని ఒక గౌ.సభ్యులు అన్నారు)

అధ్యక్షా, మేము ప్రతిపక్షంగా కొన్ని సలహాలు, సూచనలు చేస్తాము. మీకు ఇష్టం ఉంటే తీసుకుంటారు, కష్టమైతే మానేస్తారు.

అందుకని, గ్రామీణ ప్రాంతాల్లో పిహెచ్‌సిలు నిర్లక్ష్యానికి గురికాబడుతున్నాయి. నేను ఒక గ్రామీణ ప్రాంతం గురించి ఒక ఉదాహరణ ఇవ్వదలచుకున్నాను. ఖమ్మం జిల్లాలో చింతూరు మండలం అని ఒకటి ఉంది. అది ఆంధ్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న మండలం. అతి పెద్ద విశాలమైన మండలం. ఆ ప్రాంతానికి వెళ్లి ఎవరైనా ఒక ఊరి గురించో, ఒక అడ్రస్సు గురించో అడిగితే కూడా అమాయకులైన గిరిజనులు కామ్‌గా వెళ్లిపోతారు తప్ప, మనకు అడ్రస్ చెప్పాలనే స్ఫురణ కూడా వారిలో ఉండదు. అలాంటి వాళ్లకు మన ఆరోగ్యశ్రీ

పథకం ద్వారా వైద్యం పొందవచ్చుననే అవగాహన ఉండదు. కాబట్టి వారికి ఆరోగ్య శ్రీ పథకం గురించి బాగా తెలిసేటట్లు చేయవలసిన అవసరం ఉంది. అది ప్రభుత్వ బాధ్యత కూడా. నేను చాలా చోట్ల చూశాను. ఖమ్మం జిల్లాలో కల్లు గీసే కార్మికులు ఉంటారు.....

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, గౌ.సభ్యులకు మనవి చేసేదేమిటంటే, ఆరోగ్యశ్రీ పథకం విషయం వరకు పరిమితమై, ఆ పథకం అమలు ఎలా జరుగుతున్నది, ఇంకా ఎలా మెరుగుపరచాలి అనే విషయాలు ప్రస్తావిస్తే బాగుంటుంది. మంత్రిగారు వివరాలన్నీ చెప్పారు. దానికి సంబంధించి సలహాలు కాని, లేదూ ల్యాప్సెస్ ఉంటే, వాటిని ఎట్లా సరిదిద్దాలి అనే దాని మీద లిమిటెడ్‌గా చర్చ జరిగితే బాగుంటుంది. అలా కాండా మొత్తం హెల్త్ సెక్టార్ మీద డిస్కషన్‌గా కన్వర్ట్ అయితే, మినిస్టర్‌గారి దగ్గర మొత్తం ఇన్‌ఫర్మేషన్ ఉండదు. కాబట్టి ఎక్కువ మాట్లాడటానికి అవకాశం ఉండదు. ఇందాక పాలడుగు వెంకట్రావుగారు అడిగారు పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్‌షిప్ అంటున్నారు, అందులో ఎవరెవరు ఉంటారు, ఎలా చేస్తారని సబ్జెక్టు వరకు కన్‌ఫైన్ అయి అడిగారు. అట్లా గౌ.సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగితే మంచిదేమో ! కాబట్టి గౌ.సభ్యులు సభా సమయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుంది.

మ.12.50

శ్రీ పోట్ల నాగేశ్వరరావు: నేను కన్విన్స్ అవుతాను. పెద్దలు చెప్పింది వింటాను. మాకు అనుభవం తక్కువగా ఉంది. కొత్తగా సభకి వచ్చాము. ఆరోగ్య శ్రీ విషయంలో ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతోందనడానికి ఒకటి, రెండు ఉదాహరణలు చెపుతాను. 2009 మార్చ్ 13వ తేదీన ఒక పిల్ల వాడు చనిపోయాడు. చనిపోయిన 17 రోజుల తరువాత, సాక్షి పత్రికలో 'తాత ముద్ద' అన్న ఒక ఐటమ్ వచ్చింది. దాంట్లో 'ఈ ఆరోగ్యశ్రీ ద్వారా నీకు పరిపూర్ణమైన ఆరోగ్యం చేకూరిందని అనుకొంటాను' అని ఆ వార్త సారాంశం. 'తాత ముద్ద' తిన్న దాక కూడాఆ పిల్లవాడు దక్కలేదు. అనారోగ్యం పాలై అతను చనిపోయాడు. అలాగే, 'అక్కరకు రాని ఆరోగ్యశ్రీ' అని ఒక వార్త వచ్చింది. నార్కెట్ పల్లిలో పిన్నపురాళ్ల యాదగిరి అనే వ్యక్తి కిడ్నీ జబ్బుతో చనిపోయాడు.

(అంతరాయం )

జరిగిన విషయాలే చెపుతున్నాను. మీకు వినడానికి ఇష్టపడకపోతే, ఓపిక లేకపోతే ఎట్లా. కరీంనగర్‌లో 'పూజ' అనే పాప, ఇనోవా ఆసుపత్రికి వెళ్లి, వైద్యం చేయించుకోకుండానే, ఆపరేషన్ జరుగకుండానే, ఆ ఆసుపత్రి వారు రూ.30వేలు ప్రభుత్వం నుండి క్లెయిమ్ చేశారు. అలాగే, విజయనగరం జిల్లాలో 'అమ్మణ్ణి' అనే అమ్మాయికి ఆపరేషన్ జరుగకుండానే క్యాన్సర్ ఆసుపత్రి వారు అమౌంట్ క్లెయిమ్ చేశారు. ఇటువంటి సంఘటనలు చాలా ఉన్నాయి. వరంగల్ జిల్లా మంగపేటలో హరిజనుడు, సత్తయ్య అన్న అయన పేరుతో రూ.70వేలు స్వాహా చేశారు. ఈ విధంగా చేస్తున్నారు. ఆరోగ్య శ్రీ కార్యక్రమం మంచిదే. ప్రభుత్వం డబ్బు కార్పొరేట్ ఆసుపత్రులు లూటీ చేస్తున్నాయి. వీటిని అరికట్టడానికి చర్యలు చేపడితే బాగుంటుంది. ఇది మా తెలుగుదేశం పార్టీ సలహా, సూచన.

పాయిజనింగ్ కేసులను జిల్లాల్లోనే స్టమక్ వాష్ చేయడం, దీన్ని ఆరోగ్య శ్రీ కార్యక్రమంలో టేకప్ చేసి ప్రభుత్వం ద్వారా దీనికి సంబంధించిన కిట్స్ గానీ, ఆ ఇక్విప్‌మెంట్స్ గానీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేపడితేనే బాగుంటుందని సూచిస్తున్నాను. సీజనల్ డిసీజెస్, కంటామినేటెడ్ డిసీజెస్ తరచుగా వస్తున్నాయి. కొత్త కొత్త వ్యాధులు పుట్టుకు వస్తున్నాయి. వీటిని కూడా ఆరోగ్య శ్రీ కార్యక్రమంలో ఇంక్లూడ్ చేస్తే బాగుంటుందని

సూచిస్తున్నాను. 2001 లెక్కల ప్రకారం ఈ రాష్ట్రంలో గిరిజన జనాభా ఆరు శాతం ఉంది. మా ఖమ్మం జిల్లాలోని జనాభాలో 25% మంది గిరిజనులు ఉన్నారు. కాబట్టి గిరిజనులు ఎక్కువగా ఉన్నా, మా ఖమ్మం జిల్లాకి ఆరోగ్య శ్రీ తరపున ఎక్కువగా కేటాయింపులు రాలేదని తెలియజేస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఈ పి.హెచ్.సి.లన్నింటిలో హెచ్.ఐ.వి.టెస్ట్ చేసే కిట్స్‌ని పెట్టాలని కోరుతున్నాను. డిసీజెస్ డాయాగ్నోస్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రులు తీసుకొంటె, రోగులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. రోగులు టెస్ట్ చేయించుకోడానికి కార్పోరేట్ ఆసుపత్రుల్లో ముందే డబ్బులు కట్టలేకపోతున్నారు. తొలుత వారు గవర్నమెంట్ ఆసుపత్రుల్లో డయాగ్నోసిస్ చేయించుకొని, ఆరోగ్య శ్రీ క్రింద అతణ్ణి ఎక్కడకు రెఫర్ చేయాలో వాళ్లే చేస్తే, పేద గిరిజనులకు కొంత లాభం ఉంటుంది. ఈ సూచనను ప్రభుత్వం అమలు చేస్తే, వారికి ఆర్థిక భారం తగ్గుతుంది.

104 సర్వీసుల్లో మెడిసిన్స్ ఉండడం లేదు. కేవలం 11 రకాల మందులే ఉన్నాయి. ప్రివెంటీవ్ కాబట్టి అవి తక్కువగా ఉండవచ్చు. గిరిజనులు ఆసుపత్రులకు రావాలంటే రారు. కల్లు గీసే సమయంలో గిరిజనులు ఒక్కోసారి 20 రోజులు మంచెపై పడుకొని అదే కల్లు త్రాగి నెల రోజులు ఇంటికి కూడా రాడు. అతను ఆసుపత్రికి రావాలంటే కూడ కొంచెం బిడియ పడే పరిస్థితి ఉంటుంది. ప్రత్యేకంగా ఈ సమస్య కోయ తెగలో ఉంటుంది. గిరిజన ప్రాంతాలో పి.హెచ్.సి.సేవలు అందించి, వారి డిసీజెస్ డయాగ్నోసిస్ అక్కడే చేసి, వారే ఆరోగ్య శ్రీ క్రింద రెఫర్ చేస్తే మంచిగా ఉండే పరిస్థితి ఉంటుంది. డయాలిసిస్ మోస్ట్ ఇంపార్టెంట్ అని చెప్పారు. షుగర్ వ్యాధి ఇదివరకు కష్టపడే వారికి రాలేదు. ఇప్పుడు కష్ట పడే వారికి కూడా వస్తోంది. షుగర్ వ్యాధితో కిడ్నీ ఫెయిల్ కావడం చాలా ప్రాంతాల్లో జరుగుతున్నాయి. వారందరికి ఈ డయాలసిస్ సౌకర్యం అందుబాటులో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టి, ఆరోగ్య శ్రీ నిధులు ప్రక్కదారి పట్టకుండా చూడాలి. ఆరోగ్య శ్రీలో స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ ఉంది. దేశంలో మల్టీ నేషనల్ కంపెనీలు ఇన్స్యూరెన్స్‌లో ఉన్నాయి. మ్యాక్స్ న్యూయార్క్ లాంటి పెద్ద పెద్ద కంపెనీలు ఉన్నాయి. ఏ మాత్రం అనుభవం లేనటువంటి స్టార్ హెల్త్ ఆన్స్యూరెన్స్ కంపెనీకి ఆరోగ్య శ్రీ అప్పగించడం వల్ల ప్రభుత్వాన్ని ప్రజలు అనుమానించే పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను. నేను అడిగిన క్లారిఫికేషన్స్‌కి మంత్రి గారు సమాధానం చెపుతారని కోరుతున్నాను.

MR. CHAIRMAN : I am to inform to the House that a statement will be made by Sri. Kanna Laxminarayana, Minister for Major Industries, Commerce and Export Promotion Food Processing on 'NTPC-BHEL Project in Chittoor District.

<u>వివరణ</u>

<u>చిత్తూరు జిల్లాలో రాబోవు ఎన్.టి.పి.సి.-బి.హెచ్.ఇ.ఎల్.ప్రాజెక్టు గురించి భారీ పరిశ్రమల మంత్రి చేయు వివరణ</u>

Sri. KANNA LAXMINARAYANA (MINISTER FOR MAJOR INDUSTRIES): Government of India has allocated power equipment manufacturing unit of the NTPC - BHEL joint venture to Andhra Pradesh. This is expected to bring in about Rs. 6,000 Crores investment to the State.

Public Sector Navaratna Companies National Thermal Power Corporation (NTPC) and Bharat Heavy Electricals Limited (BHEL) have joined hands to set up a major power

equipment-manufacturing unit.

NTPC-BHEL Power Projects Private Limited will set up the green field plant that will be manufacture equipment for thermal, hydro and gas based power plants.

The plant is expected to provide direct employment to 6,000 persons and indirect employment to over 25,000 persons as per the company estimates.

The State government has allotted 750 acres of government land for the unit at a nominal price of Rs.I 00 per .acre at Mannavaram village of Srikahalasti Mandai in Chittoor district. The State Government would provide required infrastructure for the unit such as assured water and power supply, and connecting roads as per the industrial policy for the mega projects.'

This is major industrial project coming up in the State in the public sector after the. Vizag Steel Plant. This plant will enable setting up of about 400 ancillary units in the area giving major boost to the industrialization thus resulting in huge employment opportunities in the backward region.

The project's location is an instance of Government of India's goodwill for the State. On behalf of Telugu people, we thank UPA Chairperson Smt. Sonia Gandhi for her support to locate this project in Andhra Pradesh.

We are grateful to the Prime Minister Dr. Manmohan Singh for allocating this prestigious project to the State within the first 100 days of UPA government. We also thank Union Minister of Power Sri Sushil Kumar' Shinde and Union Minister for Heavy Industries Sri Vilas Rao Deshmukh for their role in sanctioning the project to the State.

We are also thankful to our beloved Chief Minister Dr. Y.S. Rajasekhara Reddy, for his unforgettable efforts in bringing this prestigious project to the State.

SRI PUVADDA NAGESWARA RAO: Let me say one word Sir.

MR. CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10.00 A.M.

(The House adjourned at 1.00 P.M. to meet again at 10.00 A.M. on Tuesday the 1st September, 2009)